1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

శనివారం | నవంబర్ 02. 2024 | www.navatelangana.com

10 నెలల్లోని కాంగ్రెస్ పై ప్రజల్లో వ్యతిరేకత

- రాజకీయంగా శ్రీనివాస్ గౌడ్‌ని ఎదుర్కోలేక అక్రమ కేసులు
- శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదన్ చారి

నవ తెలంగాణ -మహబూబ్‌నగర్



తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం పది నెలల కాలం లోని ప్రజల నుండి తీవ్ర మైన వ్యతిరేకతను ఎదుర్కొం టుందని శాసన మండలిలో ప్రతి పక్షనేత మధుసూదన్ చారి అన్నారు. శుక్రవారం స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి విలేకరులతో మాట్లాడారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం ప్రజలను రక్షించాలి కానీ భక్షించరాదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలన చూస్తుంటే ఈ రాష్ట్రంలో పాలకులు లేరని ప్రజలను పీడించే వ్యక్తులు గాని కనిపిస్తున్నారని ఆరోపించారు. టిఆర్ఎస్ 10 సంవత్సరాల అధి కారంలో ఉన్నప్పుడు ఇక్కడ నుండి మంత్రిగా పనిచేసిన శ్రీనివాస్ గౌడ్ ఈ జిల్లా కేంద్రాన్ని హైదరాబాద్ తో పోటీపడి అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. శ్రీనివాస్ గౌడ్ వారి కుటుంబాన్ని రాజకీయంగా ఎదుర్కోలేని కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారాన్ని సృష్టించి అక్రమ కేసులు పెట్టి మంత్రి సొంత తమ్ముని జైలుకి పంపడం బాధాకరమన్నారు. ఈ పట్టణంలో ప్రతిపక్ష నాయకులపై కేసులు పెట్టడం కన్నా ఇండ్లు లేని వేలాది మంది ప్రజలకు ఇండ్లు ఇవ్వాలని ఆయన సూచించారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఆంధ్ర పాలకులను ఎదిరించి రాష్ట్రాన్ని సాధించామని ఈ కాంగ్రెస్ నాయకుల అక్రమ కేసులకు భయపడిది లేదని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలు పరిష్కరించే వరకు ఎంత మంది ఇబ్బందులు పెట్టినా దాడులు చేసిన ప్రజల పక్షాన ఉండి పోరాటాన్ని చేస్తామని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ గ్రంథాల చైర్మన్ రాజేశ్వర్గౌడ్ , మాజీ మున్సిపల్ చైర్మన్ నర్సింలు, శివరాజ్, నవకాంత్ , తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ వల్లభబాయ్ పటేల్ జయంతి, ఇందిరాగాంధీ వర్ధంతి



నవతెలంగాణ మహబూబ్ నగర్

పేదరిక నిర్మూలన కోసం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఎంతో కృషి చేశారని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరిం చుకొని స్థానిక క్లాక్ టవర్ లో గల ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పార్టీ కార్యాల యంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. సర్దార్ వల్లభబాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొత్వాల్ మాట్లాడుతూ ఇందిరాగాంధీ ప్రధానిగా తన హయాంలో రాజభరణాలు రదుదేశారని,, బ్యాంకులను జాతీయం చేసి ప్రజా సంక్షేమం కోసం విప్లవాత్మకమైన మార్పులు తీసు కొచ్చారని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్,, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మార్కెట్ చైర్మన్ బిక్కరి అనిత, వైస్ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు చంద్రకుమార్ గౌడ్, ఎస్పీ. వెంకటేశ్, డీసీసీ మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు సిరాజ్ ఖాద్రీ, రాములుయాదవ్, అజ్మత్అలీ, గంజి ఆంజనేయులు, నాగరాజు, ఖాజ పాష,తిరుమల వెంకటేష్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యంతోనే ప్రజలకు అభివృద్ధి ..



మిడ్జిల్ : ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తు న్నారని మిడ్జిల్ మాజీ ఎంపీటీసీ సభ్యులు మహ మ్మద్‌గౌస్, మల్లి కార్జున్ రెడ్డి అన్నారు. మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం మండల కేంద్రంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూల మాలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉమ్మడి మండల్ రాజకీయ జేఏసీ కన్వీనర్ విజయ్ కుమార్, బాలయ్య,వెంకటయ్య, మాజీ సర్పంచ్ వెంకటేష్ గౌడ్, మంగలి యాదయ్య, జహీర్, మాజీ ఎంపీటీసీ సభ్యులు వెంకట శివప్రసాద్, చెన్నయ్య, నరేందర్ రెడ్డి ఆదాం,ఉస్మాన్,మార్కెట్ డైరెక్టర్ బంగారు,కృష్ణ యాదవ్, కాంగ్రెస్ సోషల్ మీడియా మండల అధ్యక్షులు శివ పాల్గొన్నారు.

వరుస దొంగతనాలతోప్రజలు భయం ..భయం



నవతెలంగాణ -జడ్చర్ల

జడ్చర్ల పట్టణంలోని మూడో వార్డు సరస్వతి నగర్ కాలనీ కి ఆనుకొని ఉన్న నారాయణపేట వెంచర్ లో తాళం వేసి ఉన్న ఇళ్లల్లో చోరీ జరిగింది. దీపావళి పండుగ సందర్భంగా పవన్ తన సొంత గ్రామమైన గంగాపూర్ కు వెళ్లాడు అధును చూసుకొని దొంగలు తాళం విరగొట్టి ఇంట్లోని 12 తులాల బంగారం, పదివేల రూపాయల నగదు, సీసీ కెమెరాలు,డీవీఆర్, వైఫై రూటర్ను ఎత్తుకెళ్లారు. అలాగే మహేశ్వర్ రెడ్డి, ఇంటికి తాళం వేసి పండుగకు స్వగ్రామం బలాన్ పల్లి కి వెళ్ళాడు. వారి ఇంట్లో లక్ష రూపాయలు రెండు బంగారు రింగులు ఎత్తుకెళ్లారు ఉదయం ఇంటికి వచ్చి చూడగా తాళం విరగొట్టి వస్తువులను చిందర వందరగ ఉండడంతో వారు 100కు కాల్ చేసి చెప్పడంతో పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి క్లూస్ టీం సహాయంతో ఆధారాలను సేకరించారు వారు తొందరలోనే దొంగలను పట్టుకుంటామని బాధితులకు ధైర్యం చెప్పారు బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిఐ ఆదిరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

గుండెపోటుతో డ్రైవర్ మృతి

భూత్పూర్ : గుండె పోటుతో ప్రైవేట్ పాఠశాల బస్సు డ్రైవర్ మృతి చెందిన ఘటన మహబూబ్ నగర్ లో తెల్లవారుజామున జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని ఓస్కూల్ బస్సు డ్రైవర్‌గా పని చంద్ర కాంత్ రెడ్డి పని చేస్తున్నాడు. ఉదయం చైతన్య స్కూల్ రోడ్డులోని తన నివాస ంలో స్నానం చేసే క్రమంలో గుండెపోటుకు గురయ్యాడు. మృతుడికి భార్య పిల్లలు ఉన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ- నవాబ్‌పేట

నవాబ్ పేట మండల పరిధిలోని లింగం పల్లి గ్రామానికి చెందిన కొంగళ్ళ లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆ గ్రామానికి చెందిన తోటి కులస్తులు లక్ష్మయ్య పేద కుటుంబం అని తెలిసి అంత్యక్రియలకు ఆర్థిక పరమైన ఇబ్బందులు పడుతున్నారనే ఉద్దేశంతో ఇంటికో రెండు వందల రూపాయలు జమ చేసి ఆయన కుటుంబ సభ్యులకు అండగా నిలిచారు. లక్ష్మయ్యకు భార్య ముగ్గురు కూతుళ్లు ఉన్నారు.కార్యక్రమంలో గ్రామస్తులు యాదయ్య శాంతయ్య, యాదగిరి, నర్సింహులు, అంజిలయ్య, అంజయ్య, కృష్ణ ,యాదయ్య మల్లేష్ ,ఇస్తారయ్య, తదితరులు పాల్గొన్నారు.

దేశ సమగ్రత, ఐక్యతను పెంపొందించుటకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

నవతెలంగాణ-మహబూబ్ నగర్



దేశ సమగ్రత, ఐక్యతను పెంపొందించుటకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మోహన్ రావు అన్నారు .గురువారం జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా అదనపు కలెక్టర్ మోహన్‌రావు సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టరేట్ సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ ఐక్యతా దినోత్స వాన్ని భారత ప్రథమ హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి రోజైన అక్టోబర్ 31న ప్రతి ఏటా నిర్వహించు కుంటున్నా మని తెలిపారు. దేశ ప్రజలలో మనమంతా భారతీయులమనే భావనను సుస్థిరం చేసిన మహనీయుడని, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉక్కు సంకల్పాన్ని భావి తరాలు ఆదర్శంగా తీసుకొని వారి ఆశయ సాధన దిశగా కృషి చేసి దేశ సమగ్రత, ఐక్యతను పెంపొందించాలని ఆయన పిలుపునిచ్చారు దేశ అంతర్గత భద్రతను పటిష్ట పరచటానికి స్వీయ తోడ్పాటు నందిస్తానని అదనపు కలెక్టర్ ఉద్యోగులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ.శంకర్,సిబ్బంది, పాల్గొన్నారు.

ప్రతి ఇంటా 'దీపావళి'

- గ్రామాలల్లో 'దీపావళి' సందడి
- గురు, శుక్రవారాల్లో వేడుకలు
- మార్కెట్లో కేజీ చొప్పున టపాకాయల అమ్మకాలు

నవ తెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి జిల్లాల్లో 260 టపాకాయల దుకాణాలు నిర్మించారు.మహబూబ్‌నగర్ పట్టణంలోని బాయ్స్ పాఠశాలలో 75 షాపులు పెట్టారు.అదేవిధంగా నారాయణ పేటలో 30,వనపర్తిలో38,గద్వాలలో 33,నాగర్‌కర్నూలులో 70 వరకూ షాపులకు అనుమతి తిసుకున్నారని పోలీసులు చేప్పారు. పండుగ ప్రతి ఏటా ఖరీఫ్ పంటలు ఇంటికి వచ్చే సమయంలో వస్తుందన్నారు. ఆరు నెలలు కష్టపడి సాగు చేసిన పంట ఇంటికి వస్తున్న సమయంలో జరుపుకునే ఈ పండుగ.ఇంటిల్లిపాది కొత్త బట్టలు ధరించి ఘనంగా పండుగను చేసుకున్నారు.మహబూబ్‌నగర్ జిల్లాలో అత్యధిక దళిత సామాజిక వర్గానికి చెందినవారే ఎక్కువగా ఉంటారు.సురసుర భూ చక్రాలు పెద్ద శబ్దాన్ని ఇచ్చే బాంబులు తోక టపాకాయలు వెన్నెల చక్రాలు చిచ్చుబుట్లు వంకాయ బాంబులు లక్ష్మీ బాంబులు రాకెట్లు తదితర అనేక రకమైన టపాకాయలు పేలుస్తారు.ఈ టపాకాయలు కిలో చొప్పున అమ్మకాలు చేశారు దుకాణషాపు యజమానులు. కిలోకు రూ. 400 నుంచి 1000 వరకూ అమ్ముతున్నట్టు పలువురు తెలిపారు. ఒక దీపాన్ని వెలిగిస్తూ మనుషుల్లో దాగు వున్న విషయాన్ని చీకట్లో తొలగించాలని మన స్పూర్తిగా కోరుకుంటారు. దీపావళి నుంచి ఒక్కొక్క



మార్పును సాధించి గొప్పగా ఎదగాలని చిన్నారులను దీవిస్తారు.చీకటిపై వెలుగుల విజయం నింపుతూ కొత్త జీవితానికి స్వాగతం పలుకాలనే లక్ష్యంతో ఇంట చేరగా ఇంటిల్లి పాది ఆనంద ఉత్సవాలతో దీపావళిని జరుపు కుంటారు.

గ్రామాలల్లో సందడి

గ్రామాలలో దీపావళి సందర్భంగా గురు, శుక్రవారాలలో సందడి నెలకొన్నది.మహబూబ్ నగర్ మండలం దీవిటిపల్లి రెండు పడకల గదులలో దీపావళిని నిర్వహించారు. నాగర్ కర్నూల్, వనపర్తి ,గోపాల్‌పేట, పెబ్బేరు, గద్వాల,ఊట్కూరు,మల్దకల్, నాగర్ కర్నూల్ తెలకపల్లి,బిజినపల్లి తదితర గ్రామాలల్లో ఘనంగా నిర్వహించారు.

మనకు దీపావళి అనగానే పిండి వంటలు టపాకాయలు పూలతో అలంకరణ ఇవే గుర్తుకొస్తాయి. కానీ ప్రకృతి నుండి విడదీయరాని బంధం ఈ పండుగకు ఉంటుందని చాలా మదికి తెలియదు. ఖరీఫ్ పంటలు ఇంటికి వచ్చే సమయంలో రైతులు గ్రామ ప్రజలు ఆనంద ఉత్సవాల మధ్య ఈ పండుగను జరుపుకుంటారు. చాలామంది నోముల పేరుతో ఇష్ట దైవాన్ని పూజిస్తూ... పండ్లు పూలు నవధాన్యాలు పెట్టి అలంకరిస్తారు. దీపావళి రోజు కాంతులు వెదజల్లాలని మనస్పూర్తిగా కోరుకుంటారు. మానవ సమాజానికి మంచి జరగాలని కోరుకునే పండుగ దీపావళి.



సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



నవతెలంగాణ- జడ్చర్ల

నవంబర్ 8,9 న జరిగే సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి ఎ. రాములు అన్నారు. సీపీఐ(ఎం) 20వ జిల్లా మహాసభలు నవంబర్ 8,9 (2024) న జడ్చర్ల పట్టణంలో జరుగ నున్నాయి. శుక్రవారం జడ్చర్ల పట్టణంలో సీపీఐ(ఎం) ముఖ్య కార్యకర్తల సమావేశం లో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎ. రాములు పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోనే జడ్చర్ల పెద్ద వ్యాపారకేంద్రం నేడు పారిశ్రామిక కేంద్ర ంగా అభివృద్ధి చెందుతున్నదన్నారు. రిజర్వాయర్లు, కాల్వలు, ప్రాజెక్ట్ లు అభి వృద్ధికి చిహ్నాలు అదే సందర్భంగా వీటినిర్మాణం కోసం జిల్లాలో (కరివేన, ఉదండ పూర్)భూములు ఇండ్లు కోల్పోయిన వారికి మొదట ప్రాధాన్య తనిచ్చి వారికి పరిహారం తో పాటు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారం కోసం సీపీఐ(ఎం) జిల్లా 20వ జిల్లా మహాసభలను నిర్వహిస్తు న్నామని వారు తెలిపారు. మహాసభలను కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలు, దళితులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. సీపీఐ(ఎం) జిల్లా మహాసభలకు సీపీఐ(ఎం) మాజీ ఎమ్మెల్యే జూల కంటి రంగారెడ్డి, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వేస్లీ ,సాగర్ నాయ కురాలు జయలక్ష్మి, హాజరుకానున్నట్టు పెర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 500 మంది ప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా సీనియర్ నాయకులు కిల్లే గోపాల్, దీప్లా నాయక్, జగన్, సత్తయ్య పాల్గొన్నారు.

6 నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

కలెక్టర్ విజయేందిర బోయి

నవతెలంగాణ - భూత్పూర్



రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాల సేకరణకై ప్రభుత్వం ఈ నెల 6 వ తేదీ నుండి ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను జిల్లాలో పక్కాగా నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి ఆయా నివాస ప్రాంతాలలో ఇళ్ల జాబితాల రూపకల్పన ప్రక్రియ శుక్రవారం ప్రారంభమవగా, జిల్లా కలెక్టర్ భూత్పూర్ మున్సి పాలిటీ 9 వ వార్డు లో,భూత్పూర్ మండలం శేరిపల్లి గ్రామంలో, మూసాపేట మండలం పొల్కంపల్లి గ్రామంలో క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ ప్రక్రియను నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. భూత్పూర్ మున్సిపాలిటీ 9 వ వార్డ్ లో,భూత్పూర్ మండలం శేరిపల్లి గ్రామంలో, మూసాపేట మండ లం పొల్కంపల్లి గ్రామం లోఅధికారులు ,సిబ్బంది ఇళ్ల జాబితా రూపకల్పన కోసం చేపడుతున్న చర్యలు, పాటిస్తున్న పద్ధతులను కలెక్టర్ పరిశీలన జరిపారు. ఇళ్లకు సర్వేకు సంబంధించిన స్టిక్కర్లను అతికిస్తూ, వాటిపై నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించిన కలెక్టర్, అధికారులకు కీలక సూచనలు చేశారు. ఏ ఒక్క నివాస గృహం సైతం మినహా యించబడకుండా పక్కా పరిశీలనతో హౌస్ లిస్టింగ్ చేయాలని, ఎలాంటి గందరగోళానికి తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. ముఖ్యంగా మున్సిపల్ పట్టణాల పరిధిలో ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. నిర్దేశిత సర్వే ప్రణాళికను అనుసరిస్తూ మూడు రోజుల్లోపు హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఎక్కడ కూడా డూప్లికేషన్ లేకుండా హౌస్ లిస్టింగ్ చేయాలని, ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ జిల్లాలో సర్వే ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ నెల 06 వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఇంటింటి సమగ్ర సర్వే ప్రక్రియపై ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. కలెక్టర్ వెంట భూత్పూర్ మండల ప్రత్యేక అధికారి,ఉద్యాన శాఖ డి.డి. వేణు గోపాల్,ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ శంకర్,మండల సిబ్బంది తదితరులు ఉన్నారు.

తమ్ముడు జైలుకెళ్లడంతో మతిభ్రమించిన మాజీ మంత్రి

పుర చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ తన తమ్ముడు శ్రీకాంత్ గౌడ్ చేసిన తప్పులలో కేసులలో జైలుకు వెళ్లడంతో మతిభ్రమించి రోడ్లపై తిరుగుతూ ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని పుం పాలక చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ అన్నారు. శు క్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ముడ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ గ్రంధాల చైర్మన్ మల్లు నరసిం హారెడ్డి తో కలిసి విలేకరులతో మాట్లాడారు. వద్ద భాస్కర్ పైన కాంగ్రెస్‌కి గాని నాయకులకు గాని ఎలాంటి దేశం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై సామాజిక మాధ్యమాలలో అనుచిత పోస్టులు పెట్టడం వలనే పోలీసులు అరెస్టు చేశారని స్పష్టం చేశారు. మాజీ మంత్రి గత ఆయన పాలనలో ఈ నియోజక వర్గంలోని ఎస్సీ, ఎస్టీలపై అట్రాసిటీ కేసులు అనేకమంది బీసీ వర్గాల పై కేసులు పెట్టిన వ్యక్తికి ఇప్పుడు ఎందుకు అంత ఉలుపు పాటని వారు అన్నారు. వరద బాసర భాస్కర్ పై థర్డ్ డిగ్రీ ప్రయో గించారని తీవ్రంగా కొట్టారని ఆరోపణలో ఎలాంటి నిజం లేదన్నారు.స్వర్వే నెంబర్ 523 లో చేసిన తప్పుడు పనికి మాజీ మంత్రి తమ్ముడు శ్రీకాంత్ అరెస్ట్ కావడంతో జీర్ణించుకోలేక మతిభ్రమించి మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా బీఆర్‌ఎస్‌కి చెందిన మాజీ మంత్రి ఆయన అను చరులు కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రచారాలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఈ విలేకరుల సమా వేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి సిరాజ్ కాద్రి కౌన్సిలర్లు పాల్గొన్నారు.

నూతన ఓటర్ల నమోదుపై అవగాహన



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ అటానమస్ కళాశాల లో శుక్రవారం కొత్త ఓటర్ల నమోదు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల ననుసరించి కళాశాల ఎలక్ట్రోరల్ క్లబ్ ఆధ్వర్యంలో 18 సంవత్సరములు నిండిన విద్యార్థులను నూతన ఓటర్లుగా నమోదు చేసు కోవాలని సూచించారు. ప్రజాస్వామ్య ప్రభుత్వ నిర్మాణంలో ఓటర్ల పాత్ర చాలా ముఖ్యమని చదువుతున్న విద్యార్థులు తప్పనిసరిగా నూతన ఓటర్లుగా నమోదు చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎలక్ట్రోరల్ క్లబ్ కన్వీనర్ ఎం మద్దిలేటి, అధ్యాపకులు హిమనేల, కేశవర్ధన్ గౌడ్ రెవెన్యూ డిపార్ట్మెంట్ నుండి సునీల్, మధు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే విద్యా విజన్ విద్యార్థులకు ప్రయోజనం

- కాంగ్రెస్ అధికార ప్రతినిధి హర్ష



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మన స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి మెదడులో ఉన్న విద్యా విజన్ ఈ జిల్లాలోని బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు దీర్ఘకాలంలో ఎంతో ప్రయోజనం ఉంటుందని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ పాలమూరు విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఇంజనీరింగ్ లా కళాశాలలో తీసుకువచ్చినందుకు ఉద్యోగ ఉపాధ్యాయుల తరపున హర్షం వ్యక్తం చేశారు. గత పాలకుల మాదిరిగా కాకుండా ఇచ్చిన హామీలో లేనప్పటికీ విద్యార్థుల దీర్ఘకాలిక ప్రయోజనాలు వాళ్ళ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని విద్యారంగ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. పది నెలల కాలంలో పాలమూరు విశ్వవిద్యాలయ అధ్యాపక బృందంతో చర్చించి ఢిల్లీ హైదరాబాద్ నగరాల్లో తిరుగుతూ అధికారులకు అర్థం చేసే విధంగా ప్రభుత్వ పెద్దలతో ఒప్పించి ప్రభుత్వ ఆమోదంతో 100 కోట్ల నిధులు వచ్చిన గొప్ప విద్యాదాతగా ఆయన పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వ బాలికలు బాలుర జూనియర్ కళాశాలలో పేద విద్యార్థులకు సొంత ఖర్చులతో ఎంసెట్ కోచింగ్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, టాటా కంపెనీ తో తయారైన అదునాతన అడ్వాన్స్ ఐటిఐ లో కోర్సుల మంజూరు వంటివి ఆయన ఈ పది నెలల్లో సాధిం చిన విజయాలుగా అభివర్ణించారు.ఈ విలేకరుల సమావేశంలో మీడియా సెల్ కన్వీనర్ సి జే బెనహర్, పీఆర్టీయూ మాజీ నాయకులు వెంకట్ రెడ్డి ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ : ఇద్దరు మృతి

నవతెలంగాణ-గండీడ్

మండలంలోని సల్కర్ పేట్ శివారులో అంతర గంగా సమీపంలో గురువారం సాయంత్రం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఇద్దరు యువకులు మృతి చెందారు. మహమ్మదాబాద్ ఎస్సై శేఖర్ రెడ్డి కథనం ప్రకారం సల్కర్ పేట్ నుంచి వస్తున్న విస్లావత్ రవి నాయక్(30) తండా కు వెళ్తున్నాడు.అదే సమయంలో కొండాపూర్ గ్రామానికి చెందిన బోరు(19) సర్కార్ పేట్ పోతున్నాడు.వీరిద్దరూ అతివేగంగాఒకరినొకరు ఢీకొ నడంతో ఇద్దరు ఘటన స్థలంలోనే మృతి చెందారు. బోరు రవి తండ్రి మైబయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సామాజిక ఆర్థిక సర్వే ప్రారంభం

నవతెలంగాణ- నవాబ్‌పేట



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక సర్వేలో భాగంగా ఎంపీడీవో జయరాం నాయక్ ఆధ్వర్యంలో పోమాల,కొల్లూరు కేశవరావు పల్లి, పల్లెగడ్డ తదితర గ్రామాల్లో సర్వే నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సామా జిక సర్వే పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని విధాలా కృషి చేయాలని సూచి ంచారు. కార్యక్రమంలో ఎంపీఓ బద్రు నాయక్ ,పోమాల పంచాయతీ కార్యదర్శి రాజెందర్ రెడ్డి ,సర్వే నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

సంతలో ట్రాఫిక్ ఆంక్షలు

- భారీ వాహనాలు.
- ఖాతరు చేయని వైనం



నవతెలంగాణ -బాలానగర్

మండల కేంద్రంలో సంతలో ప్రతి శుక్రవారం జరుగుతున్న భారీ వాహనాలకు పోలీస్ ఆంక్షలు ఉన్నప్పటికీ ట్రాఫిక్ లో నుంచి వాహనాలు వెళు తుండటంతో ప్రయాణికులు వ్యాపారుదారులు పలు ఇబ్బం దులు పడుతున్నారు.ప్రతి శుక్రవారం సంతలో నుంచి భారీ వాహనాలు వెళ్ళకూడదని పోలీసులు బ్రాడీ గేట్లు ఏర్పాటు చేసినప్పటికీ వాహనదారులు నిత్యగా వెళు తుండటంతో కొనుగోలుదారులు వ్యాపారులు ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. గత రెండు వారాల కిందట ఓ టిప్పర్ తగిలి యువకుడు మృతి చెందిన సంగతి తెలిసిందే. ఇప్పటికైనా పోలీసులు వాటిని అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.ప్రతి శుక్రవారం మండల పరిధిలోని పలు ప్రాంతాల నుండి క్రియావిక్రియదారులు బాలానగర్ వస్తుంటారు. అంతేకాకుండా పరిశ్రమలలో పనిచేస్తున్న బీహార్, రాజస్థాన్ ,చతీస్‌గడ్, వివిధ రాష్ట్రాలకు చెందిన కూలీలు ఈసంతకు వస్తుంటారు.

కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై తిరుగుబాటుకు సిద్ధం కండి : ఏఐటీయూసీ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ఉద్యోగ ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం తిరుగుబాటుకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి.యూసుఫ్ ,తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) 105 వ, వ్యవస్థాపక దినోత్స వాలను పురస్కరించుకొని గురువారం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో జండా ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో తొలి కార్మిక సంఘంగా 1920లో ఏఐటీయూసీ ఏర్పడి ందన్నారు. దేశంలో ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వంతో పోరాడి కార్మిక చట్టాలను సాధించుకున్న చరిత్ర ఏఐటీయూసీ దని అన్నారు. ఆనాటి నుండి ఈనాటి వరకు ఎంతోమంది ఏఐటీయూసీ విప్లవ యోధులు దేశం కోసం కార్మిక వర్గ విముక్తి కోసం తమ ప్రాణాలను త్యజించి వారి వెచ్చటి నెత్తుటి త్యాగాల వరవడిలో కోట్లాది కార్మిక వర్గ గొంతుకగా శ్రమ దోపిడి వ్యవస్థపై ఏఐటీయూసీ నిలబడి కలబడి అనేక చట్టాల రూపకల్పనకు సారథ్యం వహించి ందన్నారు. తెలంగాణలో వివిధ దశల్లో నడుస్తున్న ప్రభుత్వ వైద్య రంగాన్ని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసి వైద్య ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూని యన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మధు సూదన్ రెడ్డి, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్య దర్శి పి.సురేష్, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూని యన్ నేతలు కార్మికులు కోటేశ్వర్ రెడ్డి గోపాల్ నాయక్ సతీష్ కుమార్ రెడ్డి,కిషోర్, కామేశ్వర్,అరుణ్, బి.చెన్నయ్య, మొగులయ్య, రంగయ్య,బాలకోటి, దేవానంద్, బుచ్చన్న, రాఘ వేందర్, నరసింహ, మన్యం,రాఘవేందర్, శ్రీను, అంజి, యాదయ్య, యాదగిరి, శేఖర్ బాలరాజ్, భాస్కర్, రామకృష్ణ, ప్రకాష్, నరేష్,మల్లమ్మతదితరులున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
శనివారం | నవంబర్ 02, 2024 | www.navatelangana.com

ప్రతి ఉద్యోగికి విరమణ తప్పనిసరి : ఎమ్మెల్యే

- రిటైర్మెంట్ పొందిన ఉపాధ్యాయునికి ఘనంగా సన్మానం

నవతెలంగాణ - పెబ్బేరు



ప్రతి ఉద్యోగి విరమణ జీవితాన్ని ఆయురారోగ్యాలతో గడపాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. ఇటీవల పెబ్బేరు మండలం యాపర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవి విరమణ పొందిన పెబ్బేరు మున్సిపాలిటీ కి చెందిన ఎండి ఖాజా మైనొద్దీన్ దంపతులను వారి ఇంటికి వెళ్లి శాలువా పూలమాలలతో ఘనంగా సత్కారించి వారికి జ్ఞాపికగా దంపతుల చిత్రపటాన్ని వారికి బహుమతిగా అందచేశారు. కార్యక్రమంలో పెబ్బేరు మండలం కాంగ్రెస్ నాయకులు ,శ్రేణులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

లబ్దిదారుడికి ఎల్ఓసీ అందజేత

నవతెలంగాణ - వనపర్తి



అనపర్తి జిల్లా పరిధిలోని రేవల్లి మండలం కేశంపేట గ్రామానికి చెందిన బంకల లక్ష్మమ్మకు చికిత్స నిమిత్తం లక్ష 50వేల ఎల్ ఓసి ని ఎమ్మెల్యే మేఘా రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.గత కొంతకాలంగా అనారోగ్యానికి గురైన లక్ష్మమ్మ మెరుగైన చికిత్స చేయించు కు నేందుకు తమ ఆర్థిక పరిస్థితి సరిపోదని తమకు చేయూత కావాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని వారు ఆశ్రయించగా అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధులను మంజూ రు చేయించారు. క్రమంలో శుక్రవారం వనపర్తి క్యాంపు కార్యాలయంలో ఎల్ఓసిని బాధితురాలు కుమారుడు వెంకటయ్యకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలా ధ్యక్షుడు పర్వతాలు, సురేష్ గౌడ్, నాగశేషి, నాగిరెడ్డి, వెంకటయ్య గౌడ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

శశి కిరణ్‌కు ఘన సన్మానం



వీపనగండ్ల : మండల కేంద్రానికి చెందిన జో ల్లు గంగన్న, శ్యామల కుమారుడు అఖిల్, గద్వాల కృష్ణయ్య గాయత్రీల కుమారుడు శశి కిరణ్ ఎంబీబీఎస్‌లో సీటు సాధించారు.అదేవిధంగా కుమ్మరి సుందరయ్య సుందరమ్మ కోడలు మహేశ్వరి ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పట్ల సీపీఐ(ఎం) నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్ రెడ్డి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు మురళి, మండల నాయకులు ఈశ్వర్, సిహెచ్ వెంకటయ్య, నాయకులు వెంకటేశ్వర గౌడ్, బత్తుల రాముడు, మిద్దె లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

4న సీపీఐ(ఎం)మండల మహాసభలను జయప్రదం చేయండి

వనపర్తి : జిల్లా పానగల్ మండల కేంద్రంలో సీపీఐ(ఎం)8వ మండల మహాసభలను నిర్వహించనున్నామని, ఈ మహాసభలను మండల ప్రజలు నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) పానగల్ మండల ఇన్‌చార్జి కార్యదర్శి భీమయ్య శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సీపీఐ(ఎం) పాన్గల్ 8వ మండల మహాసభలను నవంబర్ 4 సోమవారం ఉదయం 10 గంటలకు పాన్గల్ మండల కేంద్రంలోని కేఎస్ఆర్ ఫంక్షన్ హాలు అన్నారం రోడ్డు దగ్గర ఉంటుందన్నారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బర్, కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ రెడ్డి లు మహాసభలకు హాజరవుతారనితెలిపారు. కావున పార్టీ సభ్యులు అందరూ కూడా తప్పక హాజరు కావాలని కోరారు.

కబడ్డీ పోటీలు ప్రారంభం

వీపనగండ్ల:మండల కేంద్రంలో దీపావళి గంగమ్మ జాతర సందర్భంగా మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు మల్లయ్య యాదవ్, శివ యాదవ్ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను వీపనగండ్ల ఎస్సై రాణి ప్రారంభించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు డాక్టర్ గోదల బీరయ్య యాదవ్, మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య యాదవ్, సీపీఐ(ఎం)మండల కార్యదర్శి బాల్ రెడ్డి, రైతు కమిటీ గ్రామ అధ్యక్షులు వెంకట్ రెడ్డి,రవీందర్ రెడ్డి ,పాల్గొన్నారు

ముళ్ళ పొదల్లో పసికందు లభ్యం

నవతెలంగాణ - ఆత్మకూరు



అమరచింత మండల పరిధిలోని కృష్ణంపల్లిలో శుక్రవారం ఉదయం ఆంజనేయ స్వామి దేవాలయ సమీపంలో పసికందు ఏడుపు శబ్దం వచ్చింది. పరిశీలించిన గ్రామస్తులు ఏతల్లి కన్న బిడ్డనోనని గ్రామ అంగన్వాడీ టీచర్ చంద్రకళకు సమాచారమిచ్చారు.ఆ ప్రదేశానికి ఐసీడీఎస్ , ఎమ్మార్వో, ఎంపిడి వోలు సందర్శించి పసికందును తీసుకుని 108 వాహనం నందు ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ నర్మద, ఎమ్మార్వో రవికుమార్, ఏపీడీఓ వెంకటేశ్వర్లు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కుల గణనపై అభిప్రాయ సేకరణ సమావేశాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ - వనపర్తి

సమగ్ర కులగణనపై శనివారం వనపర్తిలో నిర్వహించనున్న అభిప్రాయ సేకరణ సమావేశాన్ని జయప్రదం చేయాలని బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాచాల యుగంధర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 6వ తేదీ నుంచి సమగ్ర కులగణన చేపడుతున్న నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ అధ్యక్షతన వనపర్తి లోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హల్ లో నవంబర్ 2వ తేదీన ఉదయం 10:00 గంటలకు కులగణనపై అభిప్రాయ సేకరణ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు, అన్ని కుల సంఘాల నాయకులు,ఉపాధ్యాయ సంఘాల నాయకులు,మేధావులు, న్యాయవాదులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, విద్యార్థి సంఘాల నాయకులు హాజరై అమూల్యమైన సూచనలను, సలహాలను ఇవ్వాలని కోరారు.

వనపర్తి : సమగ్ర కులగణనపై శనివారం వనపర్తిలో తలపెట్టిన అభిప్రాయ సేకరణ సమావేశాన్ని జయప్రదం చేయాలని వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు శుక్రవారం ఆయన ఒక ప్రకటన పేర్కొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



మదనాపురం :మత్స్యకారుల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని మార్కెట్ కమిటి చైర్మన్ ప్రశాంత్ అన్నారు. మదనాపురం మండలం అజ్జకోలు గ్రామ బెండలమ్మ చెరువులో శుక్రవారం లక్షా యాభై వేల ప్రభుత్వ ఉచిత చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గత ప్రభుత్వంలో మత్స్యకారులు నాసి రకమైన చేప పిల్లలను అందించి తీవ్ర నష్టం కలిగించి దన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం నాణ్యత మైన చేప పిల్లలను ఇచ్చినందుకు మత్సకా రుల కళ్ళలో ఆనందం వెలువెత్తు తున్నాయని వెల్లడించారు. కార్యక్ర మంలో సీడీసి చైర్మన్ చంద్ర శేఖర్ రెడ్డి, మత్సకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్టా బాలరా జు ,సంఘం డైరెక్టర్ సంద రంగ స్వామి, మార్కెట్ కమిటి వైస్ చైర్మ న్ కాగితాల తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ వాకిట సత్యం, సిం గిల్ విండో డైరెక్టర్‌కు నరసింహులు, నాయకులు వెంకట్ నారాయణ, జగదీష్,మహదేవన్ గౌడ్,వడ్డే కృష్ణ, కృష్ణవర్ధన్,సాయిబాబ, తిరు పతయ్య, మహేందర్ నాయుడు పాల్గొన్నారు.

ఆర్పీల సమస్యలు పరిష్కరించాలని కలెక్టరుకు వినతి

నవతెలంగాణ - వనపర్తి



తెలంగాణ మెప్మా రిసోర్స్ పర్సన్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆర్పిల సమస్యలు పరిష్కరించాలని వనపర్తి మర్రికుంట నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి కలెక్టర్ ఆదర్శ్ సురభికి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. అంతకుముందు ధర్నాను ఉద్దేశించి తెలంగాణ మెప్మా రిసోర్స్ పర్సన్స్ యూనియన్(సిఐటియు అనుబంధం) జిల్లా గౌరవ అధ్యక్షులు పుట్ట ఆంజనే యులు, యూనియన్ జిల్లా అధ్యక్షులు సరస్వతి, జిల్లా కార్యదర్శి లావణ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏం. రాజు మాట్లాడారు. ఆర్పీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని,అధికారుల వేధింపులు,రాజకీయ వేధింపులు ఆపాలని, గత ఐదు నెలలుగా బకాయి పడ్డ వేతనాలు వెంటనే చెల్లించాలని, సమాఖ్య అకౌంట్లో జీతాలు వేయకుండా నేరుగా ఆర్పీల వ్యక్తిగత బ్యాంక్ అకౌంట్‌లో వేతనాలు వేయాలని, మున్సిపల్ కార్మికులకు వేతనాలు ఇస్తున్నట్లుగా జీవో నెంబర్ 60 ప్రకారం ఆర్పిలకు వేతనాలు ఇవ్వాలన్నారు. గుర్తింపు కార్డులు పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా ఒకే డ్రెస్ కోడ్ ఇవ్వాలని తదితర సమ స్యలపై ఆందోళన చేస్తున్నామన్నారు. .అనం తరం కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. .జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ తప్పక నేను ప్రయత్నం చేస్తా నని హామీ నిచ్చారు. కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్య దర్శి కే. సునీత, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ ,ఆర్పీ యూనియన్ జిల్లా నాయకులు వేణు గోపాల్, కురుమూర్తి,మంజుల ,సంగీత,రేణుక నాగేష్ జలజ వేణు మాధవి కాజా తదితరులు పాల్గొన్నారు.

బ్లాకులతో కుటుంబ సర్వే జాబితా సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవ తెలంగాణ - వనపర్తి



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ఎన్యుమరెటర్ బ్లాకులను ఏర్పాటు చేసుకొని కుటుంబ జాబితాను పకడ్బందీగా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని తహశీల్దార్లు,మండల అభివృద్ధి అధికారులు,గణాంక అధికారులతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై వెబ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన వివరిస్తూ నవంబర్ 6 నుండి ప్రారంభమయ్యే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ముందస్తు ప్రణాళికలు పకడ్బందీగా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. 2011 జనాభా లెక్కల సమయంలో రూపొందించిన ఎన్యూమరేటర్ బ్లాక్ ల ఆధారంగా ప్రస్తుతం పెరిగిన కుటుంబాలతో కొత్త ఎన్యూమరెటర్ బ్లాక్ లను సిద్ధం చేసుకొని అందుకు అనుగుణంగా ఒక నిర్దిష్ట మ్యాప్ తయారు చేసుకోవాలని సూచించారు.ఈ రోజు మధ్యాహ్నం వరకు ఎన్యుమరేటర్ బ్లాక్‌లు సిద్ధం చేసుకొని అందులో ఉన్న కుటుంబాల జాబితా తయారు చేసుకోవాలని సూచించారు.నవంబర్ 4 లోపు కుటుంబాల జాబితా సిద్ధం చేసుకోవాలని సూచిం చారు. ప్రతి కొత్త ఎన్యూమరేటర్ బ్లాక్ కు ఒక ఏన్యు మారెటర్‌ను ఎంపిక చేసి జాబితా పంపాలని ఆదేశించారు. సర్వేకు అవసరమైన అన్ని మెటిరిలియల్ క్షేత్రసాయికి పంపించడం జరిగిందన్నారు. నేటి నుండి కుటుంబాల జాబితా రూపొందించాలని సూచించారు.సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎన్యుమరెటర్ల పనితీరును పర్యవేక్షిస్తూ అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవిన్యూ జి వెంకటేశ్వర్లు, సిపిఓ భూపాల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారులు, ఎమ్మార్వోలు ఎంపీడీవోలు,గణాంక అధికారులు పాల్గొన్నారు.

8న మహబూబ్ నగర్ జిల్లా ఐడీఓసీల సమావేశం

- బీసీ కమిషన్‌తో ఫిర్యాదుల స్వీకరణ
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవ తెలంగాణ - వనపర్తి



వెనుకబడిన తరగతుల కులాల అభివృద్ధి, సామాజిక రాజకీయ, ఆర్థిక విశ్లేషణ చేసేందుకు రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ నేతృత్వంలో నవంబర్ 8వ తేదీన మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం కానున్నట్లు జిల్లా కలెక్టర్ నేడొక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా (మహబూబ్ నగర్, వనపర్తి, నాగర్ కర్నూల్, నారాయణపేట, గద్వాల) జిల్లాల ప్రజలు బి.సి. కమీషన్ చైర్మన్, బృందం సభ్యులకు నమోదిత లేదా నమోదు కానీ అసోషియేషన్లు, సంఘాల ప్రతినిధులు వారికి అవసరమైన రిజర్వేషన్ దామాషాను, వాదనలను, ఆక్షేపణలు లేదా సలహాలు, అభిప్రాయాలను తెలియజేయాలని సూచించారు.బి.సి లకు స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్లు, దామాశాను క్షేత్రస్థాయిలో ఆయా సంఘాల నుండి స్వయంగా తెలుసుకునేందుకు బి. సి కమిషన్ బృందం అక్టోబర్, 28 నుండి నవంబర్ 13 వరకు రాష్ట్రంలోని ఆయా ఉమ్మడి జిల్లాలలో పర్యటించి సమాచారం సేకరిస్తుందనీ అందులో భాగంగా నవంబర్ 8న మహబూబ్ నగర్ జిల్లాలో పర్యటిస్తున్నట్లు తెలిపారు.

ఎన్యూమరేటర్ బ్లాక్ ల గుర్తింపు వేగవంతం చేయాలి

- వడ్డేవాటా, కొత్తకోటలో కలెక్టర్ ఆకస్మిక పరిశీలన



నవతెలంగాణ - వనపర్తి

నవంబర్ 6 నుంచి చేపట్టబోయే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం ఎన్యుమరేషన్ బ్లాక్ ల గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.శుక్రవారం కొత్తకోట మండల పరిధిలోని వడ్డేవాట గ్రామం, కొత్తకోట మున్సిపాలిటీ పరిధిలోనీ 14 వ వార్డ్ లో పర్యటించి ఎన్యుమరేషన్ బ్లాక్‌ల గుర్తింపు ప్రక్రియను పరిశీలన చేశారు.వడ్డేవాట గ్రామంలో ఎన్యుమేరేషన్ బ్లాక్స్ గుర్తించిన విధానాన్ని గ్రామ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. హౌస్ లిస్టింగ్ ఫారం ఏవిధంగా నింపుతున్నారని పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 6 నుంచి చేపట్టబోయే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం ఎన్యుమరేటర్లు సహా క్షేత్ర స్థాయి సిబ్బంది పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలన్నారు. ఎన్యుమరేషన్ బ్లాక్ ల గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు.అచల గురు ఆశ్రమంలో కామన్ హాల్ పరిశీలన కొత్తకోట శివారులోని అచల గురు యోగ ఆశ్రమంలో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన కామన్ హాల్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈఓ రామ మహేశ్వర్, కొత్తకోట ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, ఎంపిడివో చెన్నమ్మ, మునిసిపల్ కమిషనర్, క్షేత్ర స్థాయి సిబ్బంది, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



ఏఆర్ ఎస్సైకి ఘన సన్మానం

నవతెలంగాణ - వనపర్తి రూరల్



వనపర్తి జిల్లా సాయుధల కార్యాలయంలో కానిస్టేబుల్ నుండి ఏ ఆర్ ఎస్సైగా 36 సంవత్సరాల పాటు విధులు నిర్వర్తించి పదవి విరమణ పొందిన వి శ్రీనాథ్ రెడ్డి జిల్లా ఎస్పీ ఆర్ గిరిధర్ సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవీ విరమణ సమయంలో ప్రతి ఉద్యోగికి సంతోషం బాధ రెండు ఉంటాయని పదవి విరమణ తర్వాత ఒక కొత్త జీవితం మొదలవుతుందని ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యం పెట్టుకోవడం ద్వారా నచ్చిన రంగంలో ముందుకు సాగాలని ఆయన సూచించారు. పదవి విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన జిపిఎఫ్ ఇన్సూరెన్స్ భద్రత బిల్స్‌ను అందజేశారు. ఇంకా రావాల్సిన బెనిఫి ట్సు త్వరగా అందేలా చూడాలని సెక్షన్ అధికా రులకు ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాందాస్ తెజావత్, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు ,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నరేష్ , రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, అప్పలనాయుడు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది ,తదితరులు ఉన్నారు.

మాట తప్పిన మీకు మాట్లాడే అర్హత లేదు

- రుణమున్న ప్రతి రైతుకు మాఫీ చేయడం ఖాయం
- ప్రజావేదికల పైన ప్రసంగాలు ఇచ్చినంత మాత్రాన నిజాలు అబద్ధాలు అవ్వవు
- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



నవతెలంగాణ - వనపర్తి

రైతు రుణమాఫీ చేస్తామని పదేళ్లపాటు కాలయాపన చేసి అన్నదాతలను నిలువునా మోసం చేసిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులకు రుణమాఫీ పై మాట్లాడే నైతిక హక్కు లేదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి విమర్శించారు. వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారంం చేపట్టిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని వనరులున్న తెలంగాణను 7లక్షల 12 వేల కోట్ల అప్పుచేసి అప్పుల కుప్పగా మార్చింది మర్చిపోయారా అని ప్రశ్నిం చారు. మీరు చేసిన అప్పుల ఫలితంగా ప్రతినెల 5600 కోట్ల రూపాయల మిత్తి చెల్లించాల్సి వస్తుం దని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మీటింగ్లల్లో రైతుల చేత చేతులెత్తించడం కాదని రుణమాఫీ అంశంలో బహిర్గతంగా చర్చకు రావాలని ఎమ్మెల్యే సూచించారు. సీఎం పదవి చేపట్టిన నాటి నుంచి నేటి వరకు నిర్విరామంగా ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా 18 గంటలు పనిచేసే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత మీకు లేదని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. అభివృద్ధి అంటే కాలేజీలు కార్యాలయలే కాదని, గ్రామ గ్రామంలో ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించిన నాడే సర్వతో ముఖాభివృద్ధి సాధించిన వారమవుతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ ఇందిరమ్మ రాజ్యంలో ఇండ్లు, పింఛన్లు, రుణమాఫీ, విద్యుత్ రాయితీ, సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం రేషన్ కార్డులతో సహా అన్ని రకాలైన ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ అందజేస్తా మని ఎమ్మెల్యే కార్యకర్తలకు భరోసా కల్పించారు. గతంలోఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కేవలం బి ఆర్ ఎస్ కార్యకర్తలకు నాయకుకు మాత్రమే వేదికగా ఉండేదని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో ప్రజలందరూ స్వేచ్ఛగా క్యాంపు కార్యాలయానికి వచ్చి వెళ్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలకు సంబంధించిన 592 మంది ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెబ్బేరు, శ్రీరంగాపురం, పెద్దమందడి, ఖిల్లా గణపురం, వనపర్తి, రేవల్లి, గోపాల్పేట, ఏదుల మండలాల నాయకులు గ్రామాల నాయకులు లబ్ధిదారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

పెబ్బేర్ :మండలంలోని తోమాలపల్లిలో శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశాల మేరకు తోమాలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. లబ్ధిదారులు పూజిత, అర్చన,రామచంద్రమ్మ,రాధ, చంద్రకళకు గ్రామ కాంగ్రెస్ నాయకులు అందజేశారు.కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు టి.రంగన్న యాదవ్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఇ. రామన్ గౌడ్ యూత్ అధ్యక్షులు జి. శివకుమార్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కె.రాముడు నాయుడుగౌడ సంఘ ఉపాధ్యక్షులు ఉమేష్ గౌడ్, బోరింగ్ శ్రీనివాసులు, వాటర్ మాన్, అశోక్ గుడిసె కొన్నింటి ఆశోక్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

భక్తి భావం పెంపొందించుకోవాలి : ఎస్పీ

నవతెలంగాణ- ఆత్మకూరు

ప్రజలు భక్తి భావం పెంపొందించుకోవాలని శ్రీ కురుమూర్తి స్వామి ఆభరణాల ఊరేగింపు మహొత్స వానికి పోలీస్ శాఖకు ప్రజల సహకరించాలని జిల్లా ఎస్పీ గిరిధర్ కోరారు.శుక్రవారం సాయంత్రం ఆత్మకూరు పట్టణానికి సంబంధించి ఎస్బిఐ బ్యాంకు ను సందర్శించారు, కురుమూర్తి స్వామి యొక్క ఆభరణాలు ఊరేగింపు తీసుకోవాల్సిన భద్రత చర్యలు పరిశీలించారు.వనపర్తి జిల్లా నుంచి పోలీసు సిబ్బంది 50, మహబూబ్‌నగర్ నుంచి 30 మంది సిబ్బంది మొత్తం 80 మంది సిబ్బంది ఆభరణాలు ఊరేగింపులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి



నవతెలంగాణ - వనపర్తి రూరల్

స్వతంత్ర సమరయోధుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ ఆర్ గిరిధర్ ఆయన చిత్రపటాని కి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం పోలీసు సిబ్బందితో జాతీయ ఐక్యత దినో త్సవం సందర్భంగా ఐక్యమత్యాన్ని దేశ సమగ్ర తను కాపాడుతామని ఎక్త దివస్ ప్రతిజ్ఞ చేయించారు.మాతృదేశా నికి మన వంతు సేవ చేయడమే స్వాతంత్ర సమర యోధులకు మనమిచ్చే నిజమైన నివాళులు అవుతు ందని ఆయన అన్నారు.ఈ కార్య క్రమంలో వనపర్తి అడిషనల్ ఎస్పీ రాందాస్ తేజ వాత్ ,వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, అప్పలనాయుడు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు అమరచింత మండల కేంద్రాలలో శుక్రవారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి జన్మదినం ఘనంగా నిర్వహించారు ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి నందు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మధ్యాహ్నం షిరిడి సాయి బాబా దేవాలయం దగ్గర అన్నదానం నిర్వహించారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్, మండల అధ్యక్షులు పరమేష్, మాజీ అధ్యక్షులు రహమతుల్లా, పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు, మండల నాయకులు షబ్బీర్, మనీ వర్ధన్ రెడ్డి, నాగేశ్వరరావు, టాంకి ఆంజనేయులు ,అమరచింతలో మండల కేంద్రంలో కాంగ్రెస్ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ముదిరాజ్ నాయకులు

నవతెలంగాణ -మదనాపురం

మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిట శ్రీహరిని మదనాపురం మండల ముదిరాజ్ నాయకులు, జిల్లా నాయకులు శుక్రవారం నాడు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వాకిట శ్రీహరికి పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యకార సంఘం ప్రధాన కార్యదర్శి పుట్టా బాలరాజు,డైరెక్టర్ సంద రంగ స్వామి, అజ్జకోలు మాజీ సర్పంచ్ వాకిట సత్యం, మండల నాయకులు వెంకట్ స్వామి పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు చక్కటి అవకాశం

నవ తెలంగాణ- వనపర్తి

వనపర్తిలో అంతర్జాతీయ పోటీకి ధీటుగా తెలంగాణ యువతను తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ ధ్యేయమని గ్రామీణ యువతను సైతం విద్య, నైపుణ్యాల్లో నిష్ణాతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పదిమందికి ఉపాధి కల్పించే దిశగా యువ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సాహించడం, తయారుచేయడం, పరిశ్రమల ఏర్పాటుకు తగిన వనరులు కల్పించే దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. ఈ అంశాలపై యువతకు పూర్తి అవగాహన కల్పించేందుకు, పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన లోన్లు, సబ్సిడీలపై అవగాహన కల్పించేందుకు బ్యాంకింగ్ వర్గాలతో, ఇండస్ట్రీ నిపుణులు, కార్పోరేట్ సంస్థలు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులతో అవగాహన సదస్సులు నిర్వహిస్తోందన్నారు.

ఘనంగా దీపావళి

నవతెలంగాణ -వీపనగండ్ల

మండల కేంద్రంతో పాటు గోవర్ధనగిరి, గోపాల్ దిన్నె ,కల్వరాల, గ్రామాలలో దీపావళి పండుగను ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో దేవాల్లాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అండర్-17 బాలికల కబడ్డీ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ పెబ్బేరు

ఎస్‌జి ఫ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి అండర్ 17 బాల బాలకల కబడ్డీ పోటీలను పెబ్బేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి ప్రారంభించారు. కార్యక్ర మంలో మున్సిపల్ వైస్- చైర్మన్ కర్రెస్వామి, కె ఎల్ ఆర స్పోర్ట్స్ అధినేత కృష్ణ కుమార్ రెడ్డి,అఫ్సర్,పట్టణ యువనాయకులు మేకల ఎల్లయ్య, ఎద్దుల సాయినాథ్, నిర్వాహకులు క్రీడాకారులు,క్రీడాభిమానులు పాల్గొన్నారు.

బీసీ - ఏతోనే మత్స్యకారులకు న్యాయమైన రిజర్వేషన్ ఫలాలు

• జిల్లా మత్స్యకార సహకార సంఘం ఉపాధ్యక్షుడు తుమ్మల ఆల్లోజీ



నవతెలంగాణ - బిజినేపల్లి

మత్స్యకారులను బీసీ-డీ నుంచి తొలిగించి బీసీఏలో చేర్చితేనే న్యాయమైన రిజర్వేషన్ ఫలాలను పొందవచ్చని మత్స్యకార సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తుమ్మల అల్లోజీ ఉన్నారు. గురువారం మండల కేంద్రంలోని మత్స్యకార సహకార సంఘం భవనంలో మత్స్యకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుటుంబ సర్వేతో పాటు కుల గణన చేపడుతుందని అన్నారు. సర్వే నమూనాలో మత్స్యకారుల వివరాల నమోదుకు ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేసి వివరాలు సేకరించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముదిరాజులను బీసీడీ నుంచి బీసీఏకు మార్చినట్లే మార్చి ఏమార్చాడని విమర్శించారు. తద్వారా మరింత నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉండి సామాజికంగా, ఆర్థికంగా ఎంతో వెనబడి ఉన్న ముదిరాజులను బీసీఏలో చేర్చి రాబోయ్యే తరాలకు మేలు చేయాలని ప్రభుత్వాని కోరారు. 10 శాతం ఈబీసీ రిజర్వేషన్ అమలుతో బీసీ రిజర్వేషన్లో ఉన్న ముదిరాజులకు విద్య, ఉద్యోగ అవకాశాలు మరింత మృగ్యం కాగా ఓసీ క్యాటగిరిలో ఉండి పేదలుగా నమోదు చేసుకొని అవకాశాలను అం దిపుచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్యకారులను వెంటనే బీసీఏలో చేర్చి న్యాయం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపట్టేందుకు సిద్ధంగా కావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యకార సహకార సంఘం డైరెక్టర్ మంజుల రాములు, బావాజిపల్లి మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడు బాలస్వామి, కంపిండ్ల పర్వతాలు, కంపిండ్ల శ్రీశైలం, చిరంజీవి, నరసింహ, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సంఘంమండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-తెలకపల్లి

మండల భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన మండల కమిటీ శుక్రవారం మండల కేంద్రంలోని భవన నిర్మాణం కమిటీ హాల్ దగ్గర నిర్వహించారు. అధ్యక్షులుగా కొమ్ముల కేశవులు, ఉపాధ్యక్షులుగా తిరుప్ తయ్య ప్రధాన కార్యదర్శిగా రాము, కమిటీ సభ్యులుగా బన్నె రాములుతోపాటు మరికొంతమందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షులు కేశవులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల పక్షాన వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

ఇంటింటి సమగ్ర సర్వే పకడ్బందీగా నిర్వహించాలి..

నవతెలంగాణ వెల్దండ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టగా ఆత్మకంగా తీసుకున్న ఇంటింటి సమగ్ర సర్వే పకడ్బందీగా నిర్వహించేలా అధికారులు చొరవ చూపాలని వెల్దండ ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి సూచించారు. శుక్రవారం వెల్దండ మండల పరిషత్ సమావేశ మందిరంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించి ఇంటింటి సమగ్ర సర్వే మెటీరియల్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. గ్రామాలలో ఇంటింటికి తిరిగి సమగ్ర పూర్తి సమాచారంతో సర్వే నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి లక్ష్మణ్ , పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

డైట్ కాస్మోటిక్ చార్జీల పెంపుపై హర్షం

నవతెలంగాణ- తెలకపల్లి

తెలంగాణ ప్రభుత్వం వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్షేమ వసతి గృహాలలో, గురుకుల హాస్టల్ లో విద్యాసంస్థల్లోని విద్యార్థి విద్యార్థులకు ప్రతి నెల చెల్లించే డైట్ కాస్మెటిక్ చార్జీలను పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని తాడూరు తెలకపల్లికి చెందిన మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రభుత్వం డైట్ కాస్మోటిక్ చార్జీలు పెంచడంపై కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి ప్రిన్సిపల్ అధ్యాపకులు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రష్మీ, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

మూలమలుపులలో చెట్లను తొలగింపు



నవతెలంగాణ వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామానికి వెళ్లే దారిలో మూలమలుపుల వద్ద ఏపుగా పెరిగిన మొక్కలను గ్రామానికి చెందిన పోలీస్ వెంకోజి గురువారం తొలగించారు. ప్రధానంగా రఘుపతిరావు వ్యవసాయ బావి మూలమలుపు వద్ద తరచూ ప్రమాదాలు చోటుచేసుకున్న నేపథ్యంలో పోలీసు వెంకోజీ గురువారం స్వచ్ఛందంగా సొంత డబ్బులు వేచించి జెసిబి సహాయంతో చెట్లను దగ్గరుండి తొలగించడంతోపాటు రోడ్డుకు ఇరువైపులా చదును చేశారు. సమాజ స్పృహతో రోడ్డుకిరువైపులా మూలమలుపు వద్ద ఉన్న చెట్లను తొలగించిన పోలీస్ వెంకోజిని గ్రామస్తులు వాహనదారులు అభినందించడంతో పాటు కృతజ్ఞతలు తెలిపారు.

కార్మిక రాజ్య స్థాపనకు సిద్ధం కావాలి

• ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్

నవతెలంగాణ - తిమ్మాజిపేట

ఏఐటియూసీ 105వ ఆవిర్భావ దినోత్సవాలు మండలం కేంద్రంలో కార్మికులు ఘనంగా జరుపుకుంటున్న ఈ సందర్భంగా తిమ్మాజిపేటలో మద్యం డిపో బస్టాండు లో జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1920, అక్టోబర్ 31వ తేదీన ఆవిర్భవించిన ఏఐటియుసి నాటి నుండి నేటి వరకు కార్మిక హక్కులు, సంక్షేమం కోసమే పనిచేస్తుంది అన్నారు. పోరాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడం, కుదించడం కోడ్స్ గా మార్చడం ద్వారా కార్మికులకు ద్రోహం చేయడమే అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు, సుప్రీంకోర్టు తీర్పును సైతం అమలు చేయడం లేదన్నారు. నేటికీ అరకొర వేతనంతో పనిచేస్తున్న కార్మికులు ఉన్నారంటే ప్రభుత్వాలు ఎవరికి కోసం పనిచేస్తున్నాయో, కార్మికవర్గం ఆలోచన చేయాలని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఎండి ఖాజా మైనుద్దీన్ మధు కృష్ణ వెంకటయ్య నాగయ్య బాలయ్య యాదయ్య, తదితరులు వున్నారు.

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని కల్వకోలు గ్రామంలో ఏ ఐ టి యు సి 105వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శుక్రవారం మండల సీపీఐ కార్యదర్శి బుల్లెద్దుల శ్రీనివాసులు జండా ఆవిష్కరణ చేశారు. జెండా ఆవిష్కరించిన సిపిఐ మండల కార్యదర్శి బి శ్రీనివాసులు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శిమారేడు శివశంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో ఏఐటియుసి కీలక పాత్ర వహించి దని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు వాడల బాలపీర్, కల్వకోల్ ఏఐటీయూసీ హమాలీసంఘం శాఖ కార్యదర్శి బాలస్వామి, సహాయ కార్యదర్శి, వెంకటేష్, కురుమయ్య, ప్రకాష్, శివ కార్మికులు పాల్గొన్నారు.



ప్రతిష్టాత్మకంగా సమగ్ర కుటుంబ సర్వే

• మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు

నవతెలంగాణ-నాగర్ కర్నూల్ రూరల్

సమగ్ర కుటుంబ సర్వేలో ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా సర్వే నిర్వహించాలని శిక్షణ సిబ్బందితో మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు అన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వే పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర ఇంటింటి/ కుటుంబ సర్వే ప్రక్రియపై ప్రతి ఒక్కరూ సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సర్వే ద్వారా సేకరించిన పూర్తి సమాచార వివరాలను ప్రభుత్వానికి రోజువారిగా అందజేయాలని సూచించారు. సర్వేలో కుటుంబాల వివరాలు కొన్నింటిని కోడ్ సంఖ్యలలో రాయాల్సి ఉంటుందని, ప్రతి అంశం యొక్క కోడ్ ను స్పష్టంగా అర్థం చేసుకొని నమోదు చేయాల్సి ఉంటుందని చెప్పారు. నవంబర్ 1, 2 వ తేదీల్లో ఇంటింటికి తిరిగి స్టిక్కర్లు అతికించే కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. కుటుంబ సభ్యులు వెల్లడించిన వివరాలను మాత్రమే నమోదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ అబ్దుల్ సలాం, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, వార్డ్ ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం: మంత్రి



నవతెలంగాణ కోడేరు

కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని ఎక్సైజ్ అండ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు హామీ ఇచ్చిన ప్రకారం ఆయా పథకాలను అమలు చేస్తుండడం ఎంతో హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఎత్తం గ్రామంలో బీసీల ప్లాట్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వం ప్రజలను ఎన్నో ప్రలాభాలకు గురిచేసి మభ్యపెట్టి మోసగిం చిందన్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చు కునేందుకు ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారం కట్టబెట్టారన్నారు. అదేవిధంగా ఎత్తం తాజా మాజీ సర్పంచ్ సాయిని వరలక్ష్మి మాట్లాడుతూ గతంలో లబ్ధిదారుల ప్లాట్ల విషయంలో బీసీల ప్లాట్ల పంపిణీ కోసం తాజా మాజీ ఎంపీటీసీ సాయిని శ్రీనివాసరావు జైలు పాలయ్యారన్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ఎల్లప్పుడూ ప్రజల కోసమే ప్రజా సేవే లక్ష్యంగా ప్రజలకు భరోసాగా నిలుస్తామని ఆమె పేర్కొన్నారు. అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా వారు ప్లాట్ల పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్ రావు, తాజా మాజీ సర్పంచ్ సాయి ని వరలక్ష్మి ,తాజా మాజీ ఎంపీటీసీ సాయిని శ్రీనివాసరావు కాంగ్రెస్ కార్యకర్తలు, పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు ఉన్నారు.

రెండు సంవత్సరాల పోరాటం ఫలితమే ఇళ్ల స్థలాల పంపిణి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి నరసింహ

నవతెంగాణ- కోడేరు



రెండు సంవత్సరాల పోరాట ఫలితమే ఎత్తం గ్రామంలో ఇళ్ల స్థలాల పంపిణీ జరిగిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి నరసింహ అన్నారు. పట్టాదారు లందరికీ ఇండ్లు నిర్మించు కోవడానికి ప్రభుత్వం 5 లక్షల రూపాయలు ఇవ్వాలి అని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేశారు.. 2022 జూన్ నెలలో ప్రారంభమైన కోడేరు మండల పరిధిలోని ఎత్తం గ్రామ ఇళ్ల స్థలాల పోరాటం ఎన్నో మలుపులు తిరిగి నేడు ఎక్సైజ్ అండ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా ఇళ్ల స్థలాల పట్టాలు లబ్ధిదారుల అందుకునేలా జరిగిందని ఆయన అన్నారు. మోకా చూపించిన వారందరికీ ప్రభుత్వం తక్షణమే ఇండ్లు నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ తరపున డిమాండ్ చేశారు. 1996లో 11 ఎకరాల్లో లబ్ధిదారులకు ఇల్లు నిర్మించు కోవడానికి పట్టా సర్టిఫికెట్లు ఇచ్చి మూడు దశాబ్దాలుగా మోకా చూపించకపోవడంతో 2022 జూన్లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎత్తం గ్రామంలో సర్వే నిర్వహించి లబ్దిదారులు అందర్నీ ఏకం చేసి అధికారులకు వినతి పత్రాలు ఇచ్చి ధర్నాలు, రాస్తారోకోలు, పాదయాత్రలు రూపాల్లో పోరాటాలు చేసిన ఫలితంగా ఎంతో మందిపై అక్రమ కేసులు బనాయించినప్పటికీ జైలుకు పంపినప్పటికీ మొక్కవోనీ దీక్షతో లబ్దిదారులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేసిన పోరాట ఫలితంగా నేడు మంత్రి జూపల్లి కృష్ణారావు మోకా చూపించి ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు కేంద్ర ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తరపున డిమాండ్ చేశారు. గతంలో లబ్దిదారులపై పెట్టిన కేసులను జూపల్లి కృష్ణారావు చొరవ తీసుకొని ఎత్తివేయాలని ఆయన అన్నారు.

ఊరూరా దీపావళి



నవతెలంగాణ - బిజినేపల్లి

మండలంలోని చిన్నపీరు తండా, మీటియా తండా గిరిజన గ్రామ పంచాయతీలలో గ్రామ పంచాయతీ సిబ్బందికి నాగర్ కర్నూలు శాసనసభ్యులు డాక్టర్ కే.రాజేష్ రెడ్డి ఆదేశాల మేరకు.. దీపావళి పండగను పురస్కరించుకొని స్వీట్స్ తో పాటు యూనిఫామ్, గ్లౌజులు, కొడవండ్లు, నిత్యావసర సరుకులు పంచాయతీ సెక్రటరీ చిన్నయ్య,అశోక్ కుమార్ లు శుక్రవారం గ్రామపంచాయతీ సిబ్బందికి పంపిణీ చేశారు. నిత్యం గిరిజన తండాలో పలు సేవలందిస్తున్న సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు ముడవత్ గోవిందు నాయక్,చంద్ర నాయక్,గోపాల్ నాయక్,శీనునాయక్, మిటియా నాయక్,తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి : మండల కేంద్రం, పరిసర గ్రామాల్లో శుక్రవారం దీపావళి పర్వదిన వేడుకలు ప్రజలు అంగరంగవైభవంగా జరుపుకున్నారు. లక్ష్మీదేవి నోములు ఉన్నవారు వేద పండితుల ఆధ్వర్యంలో నోముల వ్రతాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఇళ్ల ముందు దేవాలయ ప్రాంగణాల్లో జ్యోతులను వెలిగించారు. అనంతరం బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు.



గర్భిణులకు అండగా యువశక్తి ఫౌండేషన్

నవ తెలంగాణ- కందనూలు



నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం పెంట్లవెల్లి మండలం మంచాలకట్ట గ్రామానికి చెందిన వెన్నెల నాగర్ కర్నూల్ జిల్లా గవర్నమెంట్ హాస్పటల్ లో డెలివరీ కోసం అడ్మిట్ అవ్వడం జరిగింది. ఆమెకు తెల్ల రక్తకణాలు తక్కువగా ఉండటంతో ఆపరేషన్ చేయడం ఇబంది అని వెంటనే ఆమెకు ప్లేట్లెట్స్ కావాలని డాక్టర్స్ నిర్ధారించడంతో కుటుంబ సభ్యులు నాగర్ కర్నూల్ జిల్లా యువశక్తి ఫౌండేషన్ ని ఆశ్రయించడంతో పెంట్లవెల్లి గ్రామానికి చెందిన ఫౌండేషన్ మెంబెర్ శివ స్పందించి గర్భిణీ స్త్రీకి తెల్ల రక్తకణాలు దానం చేసాడు. మహేందర్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో ఇప్పటివరకు ఎంతో మంది గర్భిణీ, తలసేమియా, డెంగ్యూ, డయాలసిస్ వ్యక్తులకు స్వచ్ఛందంగా ఫౌండేషన్ ద్వారా రక్తదానం చేశామని తెలిపారు.ఈ కార్యక్రమం లో నాగర్ కర్నూల్ జిల్లా యువశక్తి ఫౌండేషన్ ప్రెసిడెంట్ మహేందర్, కోడేరు మండలం ప్రెసిడెంట్ శివ, నాగర్ కర్నూల్ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ రమేష్ రెడ్డి, రాధాకృష్ణ ,శ్రీధర్,కుమార్ రెడ్ క్రాస్ సభ్యులు, పాల్గొన్నారు.

పోకిరిలపై 06 కేసులు నమోదు: సిహెచ్ రామేశ్వర్

నాగర్ కర్నూల్ రూరల్ : నాగర్ కర్నూల్ జిల్లాలో మహిళలు, బాలికలను వేధింపులకు గురిచేసిన ఆరు మందిపై కేసులు నమోదు చేశామని జిల్లా అడిషనల్ ఎస్పి సిహెచ్ రామేశ్వర్ తెలిపారు.విద్యార్థినులను వేధిస్తున్న పోకిరీలను అదుపులోకి తీసుకొని తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే అక్టోబర్లో మొత్తం 11 ఫిర్యాదులు వచ్చాయని, కౌన్సిలింగ్ ద్వారా -04, పెట్టి కేసు -01, ఎఫ్ ఐ ఆర్ ద్వారా 06 కేసులు నమోదు, అవగాహన కార్యక్రమాలు -18, నిర్వహించినట్లు తెలిపారు. అత్యవసర సమయంలో డయల్ 100 కు, జిల్లా షీ టీం నెంబర్: 8712657676 కు ఫిర్యాదు చేస్తే, పోకిరీలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని తెలిపారు.

గాయపడిన కార్యకర్తకు పరామర్శ..

నవతెలంగాణ- వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని కుట్ర గ్రామానికి చెందిన బూత్యూరి రవీందర్ గతవారం రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ బృంగి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. చికిత్స పొందుతున్న రవీందర్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి సురేందర్ రెడ్డి గురువారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాల మేరకు పరామర్శించి ఓదార్చారు. ఆస్పత్రి వైద్యులను అడిగి చికిత్స వివరాలను తెలుసుకొని మెరుగైన చికిత్స అందించాలని సూచించారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి.

పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని పెద్ద కార్పాముల గ్రామానికి కల్మూరి ప్రణయ్ కుమార్(19) గురువారం యువకుడు మోటార్ సైకిల్ అదుపుతప్పి కింద పడి తలకు తీవ్ర గాయాలు కాగా గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు ఎస్సై సతీష్ తెలిపారు.చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి గురువారం పెద్ద కార్పాముల గ్రామానికి చెందిన కల్మూరి ప్రణయ్ దీప్(19) అతని స్నేహితులైన సొప్పరి శ్రీశైలం, బుడుగు వీరేష్ లు పని నిమిత్తం నాయినోనిపల్లి గ్రామం నుండి చిన్న కొత్తపల్లి గ్రామానికి మోటార్ సైకిల్ పైన వెళుతుండగా మార్గమధ్యలో చిన్న కార్పాముల గ్రామ శివారులోనీ బుడుగు శ్రీశైలం పొలం దగ్గర వారు నడుపుతున్న మోటారు సైకిల్ అదుపుతప్పి క్రింద పడగా, ప్రణయ్ దీప్ తలకు, మెడకు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం వీరు గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం కల్మూరి ప్రణయ్ దీపు మృతి చెందాలని ఎస్ఐ తెలిపారు. వీరయ్య, వీరేశ్ కు గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని ఆయన తెలిపారు. మృతుడి తండ్రి అయిన కల్మూరి ఎల్లస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి విచారణ జరుగుతున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు.

ఇందిరమ్మ ఆశయాలను సాధించుకుందాం

• వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య
• ఇందిరాగాంధీకి ఘన నివాళి..



నవతెలంగాణ వెల్దండ

దివంగత భారతదేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్థంతి పురస్కరించుకొని గురువారం వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెల్దండ మండల కేంద్రంలోని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇందిరా గాంధీ ఆశయాలను కాంగ్రెస్ ఎల్లప్పుడు కొనసాగిస్తుందన్నారు. దేశ ప్రజల సంరక్షణ కొరకు ఇందిరా గాంధీ ఎన్నో రకాలుగా దేశానికి సేవ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, మాజీ ఎంపీపీ జయప్రకాష్ , కిసాన్ అధ్యక్షుడు పర్వత రెడ్డి , శ్రీనివాస్ యాదవ్, ఎర్ర శీను, రషీద్,



కృష్ణ ముదిరాజ్ , రమేష్ , సమీర్, మల్లేష్ , పుల్లయ్య , నరేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి :మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ దేశానికి అందించిన ఆశయాలను ఆదర్శాలను సాధించుకుందామని సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య అన్నారు. గురువారం ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో మండల పార్టీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్యతో పాటు మాజీ ఉప సర్పంచ్ ఎం బాల గౌడ్ మాజీ ఎంపిటిసి విజయలక్ష్మి, శారద, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వారణాసి శ్రీనివాసులు, శివ, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

రేపు గౌడ కులస్తులకు సన్మానం

కందనూలు : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన ఉపాధ్యాయ, ఇతర ఉద్యోగుల నియామకంలో గౌడ కులస్తులలో నాగర్ కర్నూల్ జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి ఇటీవలనూతనంగా ప్రభుత్వ ఉద్యోగం పొందిన గౌడ కుల అభ్యర్థుల0కు గౌడ్స్ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీనా రాయణ ఫంక్షన్ హాల్ లో నవంబర్ 3న ఆదివారం ఉదయం 11 గంటలకు ఘనంగా సన్మానించనున్నట్లు జిల్లా అధ్యక్షులు కాటా గౌని సంజీవ గౌడ్,ప్రధాన కార్యదర్శి లాల్ కోట వేణుగోపాల్ గౌడ్ లు తెలిపారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లాలోని నూతనంగా ప్రభుత్వ ఉద్యోగం పొందిన గౌడ కులస్తులు అభ్యర్థులు వారి కుటుంబ సభ్యులు,గౌడ కుల బంధువులు,గౌడ నాయకులు,గౌడ ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొని కార్యక్రమంను విజయవంతం చేయాలని జై గౌడ ఉద్యమ మహిళ అధ్యక్షురాలు సోమ ప్రగతి గౌడ్ కోరారు.

పాలెం డిగ్రీ కళాశాల గెస్ట్ లెక్చరర్ల కార్యవర్గం ఎన్నిక

బిజినేపల్లి : అధ్యక్షునిగా అమరవాది మనోజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గా గుడేలి రమేష్ మండలం పాలెంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్) లో శుక్రవారం అతిథి అధ్యాపకులు నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా అమరవాది మనోజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గా గుడేలి రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు గౌరవ సలహా దారుగా కట్టా రవికుమార్, కోశాధికారి గా ఎస్. ప్రవలిత, ఉపాధ్యక్షులు గా ఎం.మహేశ్వర్ జి, మీడియా ఇంచార్జీ గా యాదగిరి, కార్యవర్గ సభ్యులుగా ఎ.రమ్య, జీ. ప్రకాష్ బాబు లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు అమరవాది మనోజ్ కుమార్, గుడేలి రమేష్ లు మాట్లాడుతూ గెస్ట్ లెక్చరర్ ల సమస్య ల పరిష్కారానికి జిల్లా మరియు రాష్ట్ర నాయకత్వంతో సమన్వయంతో పని చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో గెస్ట్ లెక్చరర్ లకు ఇచ్చిన హామీ ప్రకారం 12 నెలల కన్సాలిడేటెడ్ పే, మరియు ఆటో రెన్యువల్ కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా గెస్ట్ లెక్చరర్ లకు ఉన్న సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు తెలిపారు.

ఆర్ట్స్ , పీజీ కళాశాలలో ఓటర్లకు అవగాహన

కందనూలు:రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సూచనలు మేరకు.. నాగర్ కర్నూల్ ఉన్న ప్రభుత్వ ఆర్ట్స్ , పీజీ కళాశాలలో ఓటర్లకు క్రమబద్ధమైన అవగాహన, ఎన్నికల ప్రక్రియలో ఓటర్లు భాగస్వామ్యం అంశం పై తేది 1.1.2025 నా టికి ఓటు హక్కు లేని తేది 28.11. 2024 అన్ లైన్ లేదా ఆఫ్ లైన్ ఫారం 6 నమోదు చేసుకోవాలని కోరారు. ఇందులో ఆర్ట్స్ అండ్ పీజీ కళా శాలలో ప్రిన్సిపాల్ కృష్ణయ్య, మండల నాయబ్ తహసీల్దార్లు,సుదర్శన్ రెడ్డి, నేనవత్ రాములు ఎన్నికల నాయబ్ తహసీల్దార్ , రెవెన్యూ సిబ్బంది, సాయి కుమార్, మహేష్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

నవతెలంగాణ - బిజినేపల్లి

ట్రాన్స్‌ఫార్మర్ జంపర్ పోయిన ఎవరూ పట్టించుకోక పోవడంతో ట్రాన్స్‌ఫార్మర్ బంద్ చేసి మరమ్మతు చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై రాత్లావత్ మాల్యా నాయక్ (34). గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మండ లంలోని వసురాంతండా పంచాయతీ పరిధిలోని అలుగు తండాకు చెందిన మృతుడు మాల్యానాయక్ తో పాటు అదే తండాకు చెందిన ఇద్దరు రైతులు, గంగారం గ్రామానికి చెందిన మరో ఇద్దరు రైతులతో కలిసి ఐదుగురు ట్రాన్స్‌ఫార్మర్ విద్యుత్ సరఫరా నిలిపేసి మరమ్మతులు చేసేందుకు మృతుడు మాల్యా నాయక్ దిమ్మెపైకి ఎక్కాడు. ట్రాన్స్‌ఫార్మర్ బంద్ చేసి నప్పుడు ఒక విద్యుత్ లైన్ ఫీజ్ వైర్ పట్టుకపోయి ఉండటాని గమనించని మాల్యానాయక్ జంపర్ వేసేందుకు యత్నించగా విద్యుదాఘాతానికి గురై పెద్ద మంటలు వచ్చి కిందపడి మృతి చెందాడు. పక్కనే ఉన్న మిగతా నలు గురు రైతులు అప్రమత్తమై భయంతో దూరంగా జరిగి ప్రాణా పాయం నుంచి తప్పించుకున్నారు. ఐదు ఎకరాల్లో సాగు చేసిన వేరుశనగ పంట ఎండి పోతుందని ఆందోళనతో ట్రాన్స్ ఫార్మర్ మరమ్మతులు చేస్తూ మాల్యా నాయక్ కరెంట్ షాక్ మృతి చెందడంతో తండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడికి భార్య శాంతి, ఇద్దరు కూ తుళ్ళు, ఒక కొడుకు ఉన్నారు. ఈఘటనపై భార్య శాంతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసు న్నట్లు స్థానిక ఎస్సై కె. శ్రీనివాస్ తెలిపారు.

న్యాయ విజ్ఞాన సదస్సు



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో లీగల్ సర్వీసెస్ సంస్థ సెక్రటరీ విద్య నాయక్ సీనియర్ సివిల్ జడ్జ్ ఆదేశాల మేరకూ..

శుక్రవారం పేట మండలం కొల్లంపల్లి గ్రామ రైతు వేదికలో పారా లీగల్ వాల ంటీర్ శారద న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. పారా లీగల్ వాలంటీర్ శారద మాట్లాడుతూ చైల్డ్ మ్యారేజ్, బాల కార్మికులు, ఉమెన్స్ హెల్ప్ లైన్ల అంశాల పై మాట్లాడారు. లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం, న్యాయపరమైన రక్షణ, సైబర్ క్రైమ్స్ పై అవగాహన, సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త మార్గాల ద్వారా జరుగు తున్న సైబర్ నేరాల గురించి వివరించారు. డబ్బులు పోయాక బాధపడటం కంటే ముందే జాగ్రత్త వహించాలన్నారు. సైబర్ నేరానికి గురై నట్లయితే 1930 కు ఫోన్ చేయాలన్నారు. పిల్లలకు చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేస్తే పెద్ద వారిదే తప్పుగా, తల్లితండ్రుల నిర్వహణ ఇంటా, బైట మహిళలు ఎదుర్కొనే సమస్యలు, మహిళల పునరుత్పత్తి హక్కులు, మహిళలపై లైంగిక దోపిడీ లాంటి అనేక ఇతర లింగ ఆధారిత చట్టం, మానసిక అనారోగ్యం, కుటుంబ కారకాలు, యాసిడ్ దాడులు, కుటుంబ పరువు పేరుతో హత్యలు, బాల్య వివాహాలు, వరకట్న వేదింపులు, పురుషుల మధ్యవర్తిత్వ కార్యక్రమాలు, సమస్యలపై ఎలా న్యాయం పొందడం, న్యాయం, గౌరవం, నమ్మకం, సమానత్వం, స్త్రీలు, బాలికలతో నీతి బాహ్య వ్యాపార నిరోధక చట్టం, వరకట్న నిషేధ చట్టం, గర్భ విచ్ఛిత్తి చట్టం, కుటుంబ కోర్టు చట్టం, మహిళల అమర్యాదక వరకట్న నిరోధ చట్టం, సతీ సహగమన నిరోధ చట్టం, గృహహింస నిరోధక చట్టం, బాల్య వివాహాల నిషేధ చట్టం, లైంగిక నేరాల నిరోధ చట్టం, బాలల పై లైంగిక దాడుల చట్టం, నిర్భయ చట్టం,మహిళలకు సంబంధించిన టోల్ ఫ్రీ నంబర్స్, చట్టాలపై చట్టపరమైన అవగాహన, రేషన్ కార్డు, బర్త్ సర్టిఫికెట్, ఆధార్ కార్డులా ఉపయోగాలు ఈ విజ్ఞాన సదస్సులో తెలిపారు. ఉచిత న్యాయ సలహాలు, సందేహాలను మరింత సమాచారం కోసం 15100 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేసి, సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పారాలీగల్‌వాలంటీర్ శారద, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాస్కెట్‌బాల్ పోటీలకు గురుకుల విద్యార్థి



నవతెలంగాణ - ధన్వాడ

స్థానిక కొండాపూర్ గిరిజన ఇంటర్మీడియట్ చదువుతున్న సిద్ధార్థ ఈ నెల 2 నుంచి 5 వరకు థాంక్యూ మహబూబాబాద్ జిల్లాలో జరిగే 68వ రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడా సమైక్య అండర్ -17 ఇయర్స్ బాలబాలికల పోటీలలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జట్టు తరఫున పాల్గొంటున్నారని ప్రిన్సిపాల్ రాజారాం , పీడీ డా .రామ్మోహన్ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థి ఎంపిక పట్ల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ , సాంబ నాయక్ , పీ ఈ టీ ఆంజనేయులు , ఉపాధ్యాయులు , విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదినం



నవ తెలంగాణ - ఊట్కూర్

మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి జన్మదిన వేడుకల్లో భాగంగా మండల కేంద్రంలోని శ్రీరామ్‌నగర్ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు. అలాగే స్థానిక ప్రభుత్వ పీహెచ్ సీ లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీటౌన్ అధ్యక్షులు కొక్కు లింగం స్థానిక మాజీ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు ఎల్కోటి నారాయణరెడ్డి , లక్ష్మీకాంత్ రెడ్డి , మోహన్ రెడ్డి , వెంకటేష్ గౌడ్ , కోరం మహేష్ రెడ్డి, ఇబ్రహీం , బషీద్ , నాసిర్ ఖాన్ , జలాల్ , అశోక్ , చందాపురం రవి, చందు , లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - క్రిష్ణా



మండల కేంద్రంలోని క్షిరాలింగేశ్వర మఠంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం రోగులకు ఫలహారాన్ని అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆయురా రోగ్యాలతో రాబోయే కాలంలో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పల్లె సురేష్, తిమ్మన్న, షేక్ సర్ఫరాజ్, భీమ్సి నాయక్, వెంకటేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ధన్వాడ



ధన్వాడ మండల కేంద్రంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్ జన్మదినం సందర్భంగా గంగభవానీ మాత దేవాలయంలో నీరటి నర్సిములు నాయుడు ముదిరాజ్, నారాయణపేట జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు , ధన్వాడ మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళు జీవించాలని, ఇలాంటి పుట్టినరోజులు ఎన్నెన్నో జరుపుకోవాలని అమ్మ వారిని వేడుకున్నట్లు తెలిపారు. కేక్‌కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీరటి రామచంద్రయ్య మార్కెట్ కమిటి డైరెక్టర్, నీరటి నారాయణ, నీరటి వెంకటయ్య, వెంకటేష్ , ముత్యం రాములు, అద్దాల కశిమన్న, అచ్చిబాబు, మాణిక్యాల శ్రీనివాసులు, రెహమాన్ ఖాన్, నాగిరెడ్డి, పులిమామిడి రాములు, బి.రాజు, గువ్వలపల్లి కొండయ్య, ఆంజనేయులు, విష్ణు, గువ్వలపల్లి రాములు, సంద బాల్‌రాజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అవగాహన సదస్సుకు హాజరుకానున్న ఎమ్మెల్యేలు

నవ తెలంగాణ - నారాయణపేట

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ పీసీసీ అధ్యక్షులు బీ.మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే(సమగ్ర ఇంటింటి కుటుంబ సభ్యుల సర్వే) అవగాహన సదస్సుకు నారాయణపేట శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరు అవుతున్నట్లు డీసీసీ అధ్యక్షులు కే. ప్రశాంత్ కుమార్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బూత్ మెంబర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ అనుబంధ సంస్థల అధ్యక్షులు, మేధావులు, బీసీ సంఘాల నాయకులు, వివిధ కుల సం ఘాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో హాజరై సదస్సును విజయవతం చేయాలని కోరారు.

సమస్యలు పరిష్కరించే వరకు పోరాడుదాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామరెడ్డి



నవ తెలంగాణ - ఊట్కూర్

ప్రజా సమస్యలను పరిష్కారం అయ్యేవరకు సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో కార్యచరణ ప్రకారం పోరాటం చేయడం జరుగుతుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామరెడ్డి అన్నారు. మండలంలోని నిల్ గుర్తి గ్రామంలో మక్తల్ లో మూడు నాలుగు తేదీల్లో జరిగే నారాయణపేట జిల్లా రెండవ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడవ తేదీ ర్యాలీ , బహిరంగ సభ ఉంటుందని 4వ తేదీ ప్రతినిధుల సభ ఉంటుందని అన్నారు. జిల్లాలో సొంత గృహాలు లేని వారు గ్రామాల్లో రోడ్ సమస్యలు పాస్ పుస్తకాల సమస్య రుణ మాఫీ రైతుబంధు సమస్యలతో పాటు అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఉపాధి పథకంలో ఉపాధి లేని సమస్య పనిచేసిన సమయానికి డబ్బులు రాని సమస్య విద్యారంగంలో సమస్యలు విద్యార్థులు నిరుద్యోగుల సమస్యలనుప్రజా సమస్యల పైన కర్తవ్యాలు వాటి సమస్యలు పరిష్కారం ఈ మహాసభ లో నిర్ణయం తీసుకుంటుందని అన్నారు పత్తి రైతులకు మద్దతు ధర చెల్లించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో అనేక ప్రజా సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారం కోసం సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామ న్నారు. నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం త్వరిత గతిన చేపట్టి నారాయణపేట , కొడంగల్ రైతాంగానికి ప్రజానీకానికి సాగు, తాగునీరు అన్ని గ్రామాలకు అందించాలన్నారు. మక్తల్ మహాసభ మొదటి రోజు ర్యాలీ , బహిరంగ సభ ఉంటుందని అన్నారు. ఈ బహిరంగ సభ కు జిల్లాలోని రైతులు, కార్మికులు , యువతీ, యువకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ నారాయణ, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యుడు తదితరులు పాల్గొన్నారు.



నవ తెలంగాణ - క్రిష్ణా

జిల్లా రెండవ మహాసభను జయప్రదం చేయాలని మక్తల్ నియోజకవర్గంలో జరిగే సీపీఐ(ఎం) జిల్లా రెండవ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల నాయకులు పీ. ఆంజనేయులు , బొల్లా దేవప్ప కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని గుడెబల్లూర్ గ్రామంలో వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మక్తల్ పట్టణ కేంద్రంలో 3, 4 తేదీలలో మక్తల్ పట్టణ కేంద్రంలో ర్యాలీ , బహిరంగ సభ మార్కెట్ యార్డ్ గంజులో ఉంటుందని పేర్కొన్నారు. ఈ ర్యాలీ బహి రంగ సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభ ద్రం , మాజీ ఎమ్మెల్యే జూలగంటి రంగారెడ్డి , సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ సాగర్, జాన్ వెస్లీ , భూపాల్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.బహిరంగ సభలోరైతులు, కూలీలు , కార్మికులు , యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ (ఎం) కార్యదర్శి బొల్ల బోడి దేవప్ప, గడ్డమీన్ నర్సప్ప, బాదల్ మా రెప్ప , చిట్యాల వెంకటేష్ , బ్యాలరెడ్డి , భీమప్ప , మహాదేవ్ , బాదల్ తిమ్మప్ప , కొత్తపల్లి నరసింహ పాల్గొన్నారు.

హోంగార్డుల సంక్షేమానికి కృషి : ఎస్పీ



నవ తెలంగాణ - నారాయణపేట

జిల్లా ఎస్పీ వీడియో కాన్ఫరెన్స్ కార్యాలయంలో జిల్లాలోని హోంగార్డులందరికీ హోంగార్డు కమాండెంట్ ఆర్.వెంకటేశ్వర్ల తో కలిసి ఎస్పీ యోగేష్ గౌతం హోం గార్డ్ దర్బార్‌ను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హోంగార్డుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. హోంగార్డుల బదిలీలపై లిస్టు తయారు చేయ డం జరి గిందని, 66 మంది బదిలీలో ఉన్నారని పేర్కొన్నారు. వారి ప్రపోజల్స్ పంపించడం జరిగిందని త్వరలో వారిని ట్రాన్స్ఫర్ చేయడం జరుగుతుందని వారి ప్లేస్ లో ఉమ్మడి జిల్లాల నుంచి 66 మంది జిల్లాకు రావడం జరుగుతుందన్నారు. హోంగార్డ్ సిబ్బందికి యూనిఫామ్ అలవెన్స్ , రైన్ కోట్స్ హెల్త్ కార్డుల పై అధికారులకు ప్రపోజల్స్ పంపించడం జరిగిందని, త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరికీ హెల్త్ ప్రొఫైల్ తయారు చేయడం జరుగుతుందన్నారు. యూనిఫామ్ వేసుకున్న ప్రతి ఒక్కరికీ క్రమశిక్షణ చాలా ముఖ్యమని, యూనిఫాంలో ఉన్న వారిని పదిమంది గమనిస్తూ ఉంటారని, అది తెలుసుకొని విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి దర్బార్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. హోంగార్డ్ సిబ్బందికి విధి నిర్వహణలో కానీ వ్యక్తిగతంగా కానీ ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తెలపాలన్నారు. సమస్యల పరిష్కారానికి ముందుంటామన్నారు. యూనిఫాం సర్వీస్ డెలివరీలో అందరూ సమానమని, అందరం ఒకే కుటుంబ సభ్యులకు సంబంధించిన వారమని అన్నారు.బాధ్యతగా విధులు నిర్వర్తించిన పోలీస్ శాఖ ప్రతిష్టను పెంపొందించే విధంగా ఉండాలని సూచించారు. క్రమశిక్షణ తప్పిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. క్రమశిక్షణతో విధులు నిర్వహించే వారిని గుర్తించి రివార్డులు, అవార్డులు అందించనున్నట్లు తెలిపారు. పోలీస్‌శాఖలో పని చేస్తున్నప్పుడు నియమాలకు విరుద్ధంగా ప్రవర్తించరాదని, డ్యూటీలో ఉన్న ఆఫ్ డ్యూటీలో ఉన్న పోలీస్ శాఖ ప్రతిష్టను భంగపరిచే విధంగా ప్రవర్తించరాదని, అందరూ క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. పోలీస్ శాఖ లో పనిచేస్తూ నిబంధనలు అతిక్రమిస్తే భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను వివరించారు. మీ మీ సమస్యలు ఏమైనా ఉంటే పై అధికారులకు, లేదా ఎస్పీ కార్యాలయానికి వచ్చి నేరుగా తెలపాలని సూచించారు. ఈ సందర్భంగా హోంగార్డ్స్ కమాండెంట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర పోలీస్ శాఖ ఉన్నతాధికారులు సిబ్బంది కోసం సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నా రు. క్రమశిక్షణ కలిగిన పోలీస్ శాఖలో పని చేస్తూ నలుగురికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. పోలీసు శాఖలో అంతర్గత భాగమని, పోలీసులతో పాటే నిరంతరం తమ సేవలను అందిస్తున్నారని, ప్రతి పోలీస్ స్టేషన్ లో పోలీసు సిబ్బందితో బాటు విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఈ దర్బార్‌లో ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఎండీ రియాజ్, ఎస్బీ ఇన్స్పెక్టర్ రామ్ లాల్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ నరసింహ, ఆర్ఎస్ఐ శివ శంకర్, జిల్లాలో ఉన్న హోంగార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న శిక్షణా తరగతులు



నవ తెలంగాణ - ఊట్కూర్

నేషనల్ అకాడమీ ఆఫ్ కాన్ స్ట్రా క్షన్ (ఎన్ ఎ సీ) భవన నిర్మాణ కార్మిక శాఖ ద్వారా 15 రోజులపాటు నిర్మాణ రంగా కార్మికులు తాపీ మేస్త్రి లకు ఉచిత శిక్షణ కార్యక్రమం మండల కేంద్రంలో కొనసాగుతున్నాయి. శిక్షణ పొందుతున్న వారికి రోజా మధ్యానం భోజనం అందిస్తున్నారు. ఈ ట్రైనింగ్ ఊట్కూర్‌లో రావడానికి కృషిచేసిన ఓఎంఐఎఫ్ ఎన్జీవోకు శిక్షణ పొందుతున్న వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఓఎంఐఎఫ్ జిల్లా సమన్వయ కార్యకర్త హాజమ్మ మాట్లాడుతూ ఈ ఉచిత శిక్షణలో మేస్త్రీలు. అందరు కూడా మంచిగా పని విధానం నేర్చుకోవాలని. సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎ సీ. ట్రైనర్ వెంకట్ మేస్త్రీల సంఘం అధ్యక్షుడు కుతాల నగేష్. శ్రీను నరేష్, సామాజిక కార్యకర్త కే నారాయణ తదితరులు పాల్గొన్నారు.

స్వామివారికి పట్టువస్త్రాల సమర్పణ

- పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం
- లక్ష్మీ వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గంలో కె.టీ దొడ్డి మండలంలోని వెంకటాపురం గ్రామం లోని పాగుంట వెంకటాపురం లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మో హన్‌రెడ్డి,వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హనుమంతు స్వామివారికి సాంప్రదాయం ప్రకారం పట్టు వస్త్రాలను సమర్పించారు.దేవాలయంలో ఎమ్మెల్యేకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా హోమం కార్యక్రమంలో పాల్గొని, అదేవిధంగా లక్ష్మీదేవి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఎమ్మెల్యేను ఆలయ ఈఓ శాలువాతో సత్కరించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ లక్ష్మీ వెంక టేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు పాగుంట జాతర ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా నిర్వహించాలన్నారు. జాతరకు వచ్చే వివిధ ప్రాంతాలలోని భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులను కల్పించాలన్నారు.ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బ్రహ్మోత్సవాలను కలిసికట్టుగా విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు సుదర్శన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ రఘు కుమార్ శెట్టి , మాజీ సర్పంచ్ ఆంజనేయులు, పార్టీ నాయకులు చక్రధర్ రావు, ఉరుకుంద, తిమ్మారెడ్డి, శేఖర్‌రెడ్డి, నవీన్ రెడ్డి, చంద్రశేఖర్ , యుగంధర్ గౌడ్ వెంకటన్న గౌడ్, హరిప్రసాద్ గౌడ్, రాజేష్, గోపాల్ రెడ్డి, అమరేష్, తిక్కన గోపాల్ యాదవ్, ఆంజనేయులు, రంగారెడ్డి, గోపి , నాగేంద్ర యాదవ్, తిమ్మప్ప, భగవంతు జంగలప్ప టిచర్ గోవిందు, నాసిర్, శేఖర్ రెడ్డి, పవన్ రెడ్డి, రంగస్వామి , నర్సింహులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ పోరాటాలతోనే మెస్‌చార్జీల పెంపు

- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి రాజు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం,కేవీపీఎస్ విద్యార్థి సంఘాలు దశల వారీగా సాగించిన పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం ప్రీ మెట్రిక్ పోస్ట్ మెట్రిక్ విద్యార్థుల మెస్ చార్జీలు పెంచిందని కేవీపీఎస్ జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేసింది. గురువారం కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పరంజ్యోతి అధ్యక్షతన జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ప్రీ మెట్రిక్ విద్యార్థులు 3 నుంచి 7 తరగతుల విద్యార్థులకు రూ.380, 8 నుంచి 10 తరగతి విద్యార్థులకు రూ.440 పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు ఇంటర్ నుంచి పీజీ వరకు రూ.600 పెంచిందన్నారు. ఈ పెంపు పెరిగిన ధరలకు అనుగుణంగా లేవన్నారు, మెట్రిక్ 3 నుంచి 7 తరగతుల విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు రూ.50 నుంచి రూ.75 లకు ఎనిమిది నుంచి పదవ తరగతి విద్యార్థులకు రూ.75 నుంచి రూ.275 వరకు పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల మెస్ చార్జీలా పెంపు కోసం కేవీపీఎస్ దశలవారీగా అధ్యయన యాత్రలు సర్వేలు ధర్నాలు నిర్వహించిందన్నారు. సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులకు పోరాట మార్గం తప్ప మరో మార్గం లేదని అన్నారు. గత ప్రభుత్వం 10 ఏళ్ల నుంచి విద్యార్థుల మెస్ చార్జీలు పెంచలేదని, ఈ ప్రభుత్వం కొంత మెరాకైనా విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు మెస్ చార్జీలు పెంచడం హర్షణీయమని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు పరంజ్యోతి, విజయ్ కుమార్, వెంకటస్వామి, ఆంజనేయులు, సవారన్న తదితరులు పాల్గొన్నారు.

నిందితులను శిక్షించాలి

- బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పాలయ్య



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

బిజ్వారం గ్రామానికి చెందిన వడ్డే రాజేశ్వరి మృతికి కారకులైన ంందితులను వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని బీఆర్ ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య డిమాండ్ చేశారు. గురువారం గద్వాల జిల్లా కేంద్రంలోని బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహి ంచిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. ఇట్లాంటి దుర్మార్గపు చర్యలను బీఆర్ఎస్ పార్టీ సహించేది లేదని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం బండ్ల రాజశేఖర్‌రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేసి కఠిన చర్యలు విధించాలని డిమాండ్ చేశారు. మైనర్ బాలిక మృతికి కారణమైన బండ్ల రాజశేఖర్ రెడ్డి పై చట్ట పరమైన చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. రోజులు గడుస్తున్న ఇప్పటివరకు నిందితులను అరెస్టు చేయకపోవడం పట్ల పోలీసు వ్యవస్థ పైన జోగులాంబ గద్వాల ప్రజలు నమ్మకం కోల్పోయే పరిస్థితి ఉందన్నారు. పోలీస్ యంత్రాంగం ప్రజలకు భరోసా కల్పించాల్సిన సందర్భం ఇదేనని అన్నారు. వడ్డెర రాజేశ్వరిని మహిళా పోలీస్ లేకుండా విచారణ చేయడం నేరం అందుకు వెంటనే మల్దకల్ ఎస్సైని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బండ్ల రాజశేఖర్ రెడ్డి పై నమోదైన ఎఫ్ ఐ ఆర్ లో మార్పులు చేసి ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాధవ్, గోపాల్, రంగస్వామి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఇథనాల్ ఫ్యాక్టరీని ఎత్తివేయాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షులు ఎస్. రామచంద్రారెడ్డి



నవతెలంగాణ - మల్దకల్

ఇథనాల్ ఫ్యాక్టరీని ఎత్తివేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు ఎస్. రామచంద్రారెడ్డి హెచ్చరించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో నిర్మించబోయే ఇథనాల్ ఫ్యాక్టరీ దుష్పరిణామాలు భవిష్యత్ తరాలను నాశనం చేస్తాయన్నారు. ఇక్కడ నల్లరేగడి భూములు. చిన్నధన్వాడకు, పెద్ద ధన్వాడకు కిలోమీటర్, రెండు కిలోమీటర్ల రేడియస్‌లోనే ఉన్నా యన్నారు. జనావాసాల మధ్య ఫ్యాక్టరీ వేయడం పర్యావరణానికి వ్యతిరేకం అని అన్నారు. ప్రస్తుతం ఇక్కడి ఊర్లన్నీ తుంగభద్ర నీటిపై ఆధారపడ్డాయన్నారు. కింద తుమ్మిళ్ల ఎత్తి పోతల పథకం నీళ్లు కూడా లేకుండా పోతాయని, ఫ్యాక్టరీ ఏర్పాటైతే మనుషులకు కాన్సర్,ఊపిరితిత్తులు పాడావుతావి, చర్మరోగాలు, సంతానలేమి, జెన్యూ పరమైన రోగాలూ ఫ్యాక్టరీ నుంచి వెలువడే వ్యర్థాలు తుంగభద్రలో కలిసితే పది, పదిహేను పల్లెల్లో తాగునీరు దొరకదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా అలంపూర్ పరివాహక ప్రాంతాల్లో కూడా పదుల సంఖ్యల్లో గ్రామాలకు తుంగభద్ర నుంచి తాగునీరందుతోందన్నారు. సుంకేశుల వద్ద కేసీ కెనాల్‌లోనూ ఈ వ్యర్థాలు కలిసే అవకాశముందన్నారు. ఈ కేసీ కెనాల్ వాటర్‌ను డ్రింకింగ్ వాటర్‌గా చాలాచోట్ల వినియోగిస్తున్నారన్నారు. తెలంగాణతో పాటు కర్నూల్, కడప ఈ రెండు జిల్లాలకు కూడా ఫ్యాక్టరీ వల్ల ప్రమాదం ఉంటుందని పేర్కొన్నారు. తుంగభద్ర కృష్ణ నదికి ఉపనది సంగమేశ్వర వద్ద తుంగభద్ర నీళ్లు కూడా కృష్ణానదిలో కలిసిపోతాయని, దీంతో మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలోని చాలా ప్రాంతాల్లో నీటి కలుషితం ఏర్పడుతుందన్నారు. అయితే రాబోయే రోజుల్లో సమాజం మొత్తం సోలార్‌వైపు వెళ్లే అవకాశాలున్నాయని, దీంతో పెట్రోల్, డీజిల్ వినియోగాలు కూడా తగ్గిపోతాయని, ఇలాంటి పరిస్థితుల్లో ఈ ఇథనాల్ ఫ్యాక్టరీతో దేశానికి, ప్రజలకుఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. ప్రారంభ దశలో ఉన్న ఫ్యాక్టరీ పూర్తిగా నిలిపివే యాలన్నారు. ఇక్కడి నుంచి ఫ్యాక్టరీని ఎత్తివేయాలని, లేకపోతే ప్రజాగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు దేవదాస్, రాజోలి మండలం బీజేపీ అధ్య క్షులు సంజీవరెడ్డి, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ గవ్వల శ్రీనివాసులు, నర్సింహా, సిద్ధార్థ, హేమంత్, తేజ, నవీన్ శెట్టి, గీతరెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 5
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ-గద్వాల
శనివారం | నవంబర్ 02, 2024 | www.navatelangana.com

బాధితులను పరామర్శించి..
ఆర్థికసాయం అందజేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ - గట్టు



ప్రమాదవశాత్తు కేటీదొడ్డి మండలంకేంద్రంలోని పూరిగుడిసె అగ్నికి ఆహుతైంది. ఈ విషయం తెలుసుకున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని కాలిపోయిన గుడిసెను పరిశీలించి బాధితులను పరామర్శించారు. బాధితకుటుంబానికి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ప్రభుత్వపరంగా బాధితులను ఆదుకుంటామన్నారు. తనవంతు సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హనుమంతు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు,సింగిల్ విండో డైరెక్టర్ రఘు కుమార్‌శెట్టి, పార్టీ నాయకులు చక్రధర్ రావు, ఉరుకుందు, యుగంధర్‌గౌడ్, రాజేష్, వెంకటన్న గౌడ్, నవీన్ రెడ్డి , చంద్రశేఖర్, టీచర్ గోవిందు, నాగేంద్ర యాదవ్, గోపి ,తిమ్మప్ప, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉదారతను చాటుకున్న..
కేటీదొడ్డి ఎస్సై బిజ్జ శ్రీనివాసులు



నవతెలంగాణ - ధరూర్

కేటీదొడ్డి మండలం ఎస్సై బిజ్జ శ్రీనివాసులు తన ఉదారతను చాటుకున్నారు. గద్వాల నియోజకవర్గం కేటీదొడ్డి మండల కేంద్రంలోని సుజాత ఉరుకుంద వీరి కుటుంబం గుడిసెలో నిద్రిస్తుండగా గురువారం అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. దీంతో గమనించిన ఉరుకుంద సుజాత వారి పిల్లలు కట్టుబట్టలతో బయటికి పరుగులు తీశారు. ఒక్కసారిగా మంటలు చెలరేగి గుడిసె కాలిపోయింది. దీంతో గుడిసెలో ఉన్న నిత్యావసర సరుకులు, బట్టలు, గుడిసెలో నిల్వ ఉంచిన పత్తి , ఆధార్ కార్డులు తదితర వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న కేటీదొడ్డి ఎస్సై బిజ్జ శ్రీనివాసులు బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు, ,దుప్పట్లు బాధిత కుటుంబానికి అందజేశారు. మానవతా దృక్పథంతో బాధిత కుటుంబానికి సహాయంగా నిలబడిన కేటీదొడ్డి ఎస్సైకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బండ్ల రాజశేఖర్ రెడ్డిని..
కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి



నవతెలంగాణ - మల్దకల్

బండ్ల రాజశేఖర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు లవన్న, రంగస్వామిలు డిమాండ్ చేశారు. శుక్రవారం నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో మండల అధ్యక్షులు ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బిజ్జారం గ్రామానికి చెందిన మైనర్ బాలిక వడ్డెర రాజేశ్వరి చావుకు కారణమైన సీడ్ ఆర్గనైజర్ బండ్ల రాజశేఖర్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నుంచి ఎందుకు సస్పెండ్ చేయడం లేదని ప్రశ్నించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి సరితా తిరుపతయ్య, విఠలాపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీని లైంగిక వేధింపుల కారణంతో పార్టీనుంచి సస్పెండ్ చేసినట్లు బండ్ల రాజశేఖర్‌రెడ్డిని ఎందుకు చేయడం లేదన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే,పార్టీ ఇన్‌చార్జీలు పార్టీ నుంచి సస్పెండ్ చేయకుండా ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. బండ్ల రాజశేఖర్ రెడ్డి పై కేసు నమోదై పోలీసులను తప్పించుకొని తిరుగుతున్న ఏ-1గా ఉన్న వ్యక్తిపై ఇంతవరకు పార్టీ పరంగా ఎందుకు చర్యలు తీసుకోలేదో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు విష్ణు, ఉపాధ్యక్షుడు ప్రేమ్‌రాజ్, అమరేష్ తదితరులు పాల్గొన్నారు.

దేశ సమగ్రతలో భాగస్వాములు కావాలి

- ఇన్‌చార్జీ ప్రిన్సిపాల్ నరసింహులు



నవతెలంగాణ - మల్దకల్

దేశ సమగ్రతలో అందరూ భాగస్వాములు కావాలని ఇన్‌చార్జీ ప్రిన్సిపాల్ నరసింహులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ ఐక్యత దినోత్సవం పురస్కరించుకొని ,శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సంద ర్భంగా ఆయన చిత్రపటానికి పూజలు నిర్వహించి ఘనంగా ఐక్యత దినోత్స వాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జీ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం మన దేశంలో చిన్న చిన్న రాజ్యాలను ఉక్కు సంకల్పంతో వారిని మెప్పించి లేదా సైనిక చర్య ద్వారా గాని భారతదేశంలో విలీనం చేసి అఖండ భారతాన్ని నెలకొల్పిన వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కీర్తించారు .మన దేశానికి ఉప ప్రధానిగా చేసి భారతదేశ సమగ్రతను కాపాడడంలో ఆయన పాత్ర అమోఘం అని అన్నారు. మన హైదరాబాద్ ప్రత్యేక రాష్ట్రం భారతదేశంలో విలీనం కావడానికి కూడా ఆయన గొప్పతనమే అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేశ సమగ్రతలు అందరూ భాగస్వామ్యం అవుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు రామాంజనేయులుగౌడ్, భాగ్యలక్ష్మి, అధ్యాపకులు దేవసేన రెడ్డి, తిమోతి, శ్రీనాథ్, జయరాం, ఇష్తికర్, కమలహాసన్ మరియు అధ్యాపకేతర సిబ్బంది హనుమంతు , సుధాకర్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు అంబేద్కర్‌విగ్రహాల వద్ద కొవ్వొత్తుల నివాళి

- ఆల్‌ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జోగులాంబగద్వాల

నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని బిజ్జారం గ్రామంలో బీసీ సామాజికవర్గం , నిరుపేద కుటుంబానికి చెందిన మైనర్ బాలిక వడ్డెర రాజేశ్వరీ మృతికి కారణమైన వ్యక్తులను వెంటనే అరెస్ట్ చేసి చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జోగులాంబ గద్వాల జిల్లా కమిటీ సభ్యులు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. శనివారం జిల్లాల్లోని ప్రతి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డా, బాబా సాహెబ్ అబేద్కర్ విగ్ర హాల దగ్గర కొవ్వొత్తుల నివాళి, నిరసన కార్యక్రమం చేయాలని కమిటీ తీర్మానిం చినట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాచర్ల ప్రకాష్ , ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు తెలిపారు.

రాజేశ్వరి మృతదేహానికి రీ పోస్టుమార్టం చేయాలి

- అఖిలపక్ష నాయకులు



నవతెలంగాణ - గట్టు

అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మైనర్ బాలిక వడ్డరి రాజేశ్వర్‌కి ఏర్పాటు చేసిన కొవ్వొత్తుల ప్రదర్శనతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గానికి చెందిన వడ్డెర రాజేశ్వరి మృతదేహానికి రీ పోస్టుమార్టం చేయాలని, బండ్ల రాజశేఖర్ రెడ్డి పైన ఫోక్సో, 307 కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మైనర్ బాలిక రాజేశ్వరి మృతికి కారణమైన బండ్ల రాజశేఖర్‌రెడ్డిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బాలిక కుటుంబాన్ని అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకొని బాలిక తల్లి ఉపాధి మార్గం, బాధిత కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సామాజిక నాయకులు, గట్టు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గట్టు మాజీ ఎంపీటీసీ ఎస్ కృష్ణ కొమ్ముల ప్రవీణ్ కుమార్ , బీఎస్పీ గద్వాల ఇన్‌చార్జి ఏసురాజు, నాయకులు ముఖ్యరన్న ,ఇమ్మానుయేలు పాల్గొన్నారు.

ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర సర్వేకు ఎన్యూమరేటర్లు ఇంటింటి ప్రణాళికలను క్షేత్రస్థాయిలో సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ బీ. ఎం. సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మల్దకల్ మండలంలోని సద్దనోనిపల్లి గ్రామంలో త్వరలో చేపట్టనున్న ఇంటింటి సర్వే నిర్వహణ సన్నద్ధతను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 1 నుంచి 3 వ తేదీ వరకు సర్వే ఎన్యూమరేటర్లు ఇంటింటికీ వెళ్లి ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని అన్నారు. సర్వే ప్రారంభానికి ముందు గ్రామస్తులందరికీ సమాచారం చేరే విధంగా ప్రచారం నిర్వహించాలన్నారు. ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పట్టా పాస్ పుస్తకాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. తద్వారా సర్వే సులభం అవుతుందని అన్నారు. నవంబర్ 1వ తేదీ నుంచి 3 వరకు ఇండ్ల జాబితా సేకరించి ఇంటింటికీ స్టిక్కర్స్ అతికించాలని సూచించారు. గ్రామ పంచాయతీ సెక్రటరీతో మాట్లాడుతూ ప్రతిరోజూ ఎన్యూమరేటర్లు ఎంతమందిని సర్వే చేస్తున్నారో, ప్రతి ఇంటికి ఎంత సమయం తీసుకుంటున్నారో వివరాలను అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ సెక్రటరీ, "మా దగ్గర ఇద్దరు ఎన్యూమరేటర్లు ఉన్నారని, 282 ఇండ్లు ఉన్నాయని, ప్రతి ఎన్యూమరేటర్ 141 ఇండ్లు సర్వే చేస్తామని కలెక్టర్‌కు వివరించారు. సర్వేలో భాగంగా 2011 భారత గణాంక విభాగం సర్వేలోని లేఔట్ మ్యాప్‌ను ప్రాథమిక ఆధారంగా ఉపయోగించాలని ఆదేశించారు. ఇళ్ల లిస్ట్ సర్వే చేసేటపుడు, ఈ మ్యాప్ ఆధారంగా ప్రతి ఒక్క ఇంటి వివరాలు పకడ్బందీగా సేకరించాలని పేర్కొన్నారు. ఒకే ఇంట్లో ఒకటి కంటే ఎక్కువ కుటుంబాలు ఉంటే, వాటిని "1/1," "1/2," "1/3" వంటి లేబులింగ్ విధానం ద్వారా వేర్వేరుగా నమోదు చేయాలని సూచించారు. ఈ విధంగా లేబులింగ్ చేయబడిన ఇంటి సంఖ్యల్లో మార్పు లేకుండా మ్యాప్‌లో స్థితి అలాగే ఉంచాలన్నారు. కొత్తగా నిర్మించిన ఇళ్లు లేదా కూలిన ఇళ్లు ఉంటే, ఆ వివరాలను మ్యాప్‌లో సరిచేయాలని ఆదేశించారు. హౌజింగ్ లిస్ట్ అయిన ప్రతి ఇంటి ముఖ్య ద్వారానికి ప్రక్కన స్టిక్కర్‌ని అతికించాలన్నారు. ఇంటింటి సర్వే నవంబర్ 6 నుంచి 18 వ తేదీ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే పూర్తయ్యాక నవంబర్ 19 నుంచి 27 వ తేదీ వరకు డేటా ఎంట్రీ పనులను ఎలాంటి తప్పులు లేకుండా నిర్వర్తించాలని అన్నారు. ఎలాంటి తప్పులు లేకుండా సర్వే పక్కగా చేయాలని, ఏ ఒక్క విషయం తప్పిపోకుండా అన్ని వివరాలు సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ ఆంజనేయ రెడ్డి, ఎన్యూమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటస్వామి



మహబూబ్‌నగర్ డెస్క్ : ప్రైవేటు స్కూలు బస్సు డ్రైవర్లకు కనీస వేతనం నెలకు రూ.26 వేలు చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్ సౌకర్యాలు అమలు చేయాలని, డ్రైవర్లతో స్కూళ్లలో ఇతర పనులు చేయించరాదని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ, వెంకటస్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం అలంపూర్ చౌరస్తా మార్కెట్ యార్డులో జరిగిన స్కూల్ బస్సు డ్రైవర్ల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని స్కూల్ బస్సు డ్రైవర్ల పట్ల ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని, విధి నిర్వహణలో ప్రమాదాలు జరిగినపుడు డ్రైవర్లను బాధ్యులను చేసి వారి వేతనాల నుంచి డబ్బులు కట్ చేస్తున్నాయని, ప్రమాదాలు జరిగినప్పుడు యజమానులే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కేంద్రప్రభుత్వం మోటారు వెహికల్ యాక్ట్ 2019 ని రద్దు చేయాలని.బీఎన్ఎస్ -2023ను సవరిస్తూ సెక్షన్ 106(1) (2)ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. డ్రైవర్లు ఐక్యంగా ఉండి తమ హక్కులు సాధించుకోవాలని అన్నారు. విధి నిర్వహణలో మద్యం సేవించి ప్రమాదాలకు కారణం కాకూడదని అన్నారు. అనంతరం జోగులాంబ ప్రైవేట్ స్కూలు బస్సు డ్రైవర్ల యూనియన్ అలంపూర్ చౌరస్తా ఏరియా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా వెంకటేశ్వర్లు, అధ్యక్షులుగా రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా రాజు, కోశాధికారిగా రవి, ఉపాధ్యక్షులుగా కె. మద్దిలేటి, మద్దిలేటి, సహాయ కార్యదర్శులుగా స్వాములు, గోవర్ధన్ కమిటీ సభ్యులుగా శ్రీరాములు, వెంకటేష్, శంకర్, ఆంజనేయులు, పులేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జీకే. ఈదన్న, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాఘవేంద్ర, న్యాయవాది మధుసూదన్, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు చెన్న రాయుడు, ఆయా ప్రైవేటు స్కూల్ బస్సుల డ్రైవర్లు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ ఇంటింటి సర్వేకు సహకరించాలి

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ సరిత



నవతెలంగాణ - ధరూర్

రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 6వ తేదీ నుంచి చేపట్టబోయే ఇంటింటి సమగ్ర సర్వే సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కులాల సర్వేకు ప్రజలంతా సహకరించాలని మాజీ జెడ్పీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్ చార్జీ సరితమ్మ శుక్రవారం పత్రిక ప్రకటనలో కోరారు. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో రాహుల్ గాంధీ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు.. ఈ సర్వేను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ఈ సర్వే రాబోయే కాలంలో అన్ని రకాల పథకాలను లబ్ధిదారులకు అందించేందుకు ఒక మెగా హెల్త్ చెకప్ మాదిరిగా ఉపయోగపడుతుందన్నారు. ఈ నేపథ్యంలో ఈ సర్వేలో సమాచారం సేకరిస్తున్నవారు, సమాచారం తెలుపుతున్నవారు ప్రతి తెలంగాణ బిడ్డ ఈ సర్వేలో భాగస్వాములు కావాలని కోరారు. రాష్ట్రంలో వెనుకబడిన తరగతులు, ఎస్సీ, ఎస్టీ పౌరులతో పాటు ఇతర బలహీనవర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ అవకాశాలపై ప్రణాళికలు రచ్చించి వాటిని అమలు చేయడం నిమిత్తం ఈ సర్వే కోసం ఫిబ్రవరిలోనే శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏకగ్రీవ తీర్మానించిందని, ఎన్నికలకు ముందు కర్నాటక సీఎం సిద్దరామయ్య సమక్షంలో కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఇంటింటి సమగ్ర సర్వే చేపట్టాలని రాష్ట్ర క్యాబినెట్ శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు.

ఘనంగా చిన్నజీయర్‌స్వామి జన్మదినం



నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలోని స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో విశిష్ట అద్వైత గురువ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి 69వ జన్మదినాన్ని అనేకమంది భక్తుల మధ్య శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఆదిశిలా క్షేత్రం మల్దకల్ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో చిన్న జీయర్ స్వామి చిత్రపటాన్ని ఉంచి వికాస తరంగిణి శిష్య బృందం ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో బూడిదపాడు నారాయణరెడ్డి దంపతులు పాల్గొని బ్రాహ్మణులకు వస్త్ర దానం చేశారు. ఈ సందర్భంగా వికాస తరంగిణి సభ్యులు స్వామివారి చిత్రపటంతో గ్రామ ప్రదక్షిణ నిర్వహించారు.అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి పూజారి నర్సింహులు మలకల్ పెద్దోడి టైలర్ నరసింహులు వివిధ గ్రామాలకు చెందిన మహిళ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

దేశ రక్షణ, సమగ్రత కోసం భారత దేశ ప్రథమ హోం శాఖ మంత్రి, ఉప ప్రధాని ఉక్కు మనిషిగా పేరొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు మనకందరికీ ఆదర్శమని ఎస్పీ టీ శ్రీనివాసరావు అన్నారు. గురువారం జిల్లా కార్యాలయంలో జాతీయ సమైక్యత దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా " లిజాతీయ ఐక్యత దినోత్సవం" కార్యక్రమాన్ని పురస్కరించుకొని సర్దార్ వల్లభాయి పటేల్ చిత్రపటానికి ఎస్పీ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విశాల భారతావని ఏకతాటి పై నడిపించి, భారత ప్రథమ హోం శాఖ మంత్రిగా పనిచేసిన వల్లభాయ్ పటేల్ ఎందరికో ఆదర్శమని, ఆయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశ రక్షణ సమగ్రత కోసం ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్‌ది పోరాటమే ఊపిరిగా సాగిన ప్రస్థానం దేశ సమగ్రత కోసం శ్రమించిన ధీరత్వం, దేశ విభజనతో జాతి గుండెకు గాయమైన వందలాది సంస్థలను ఒక్కటి చేసిన మహనీయుడని, భారత యూనియన్‌లో కలవడానికి ఇష్టపడని హైదరాబాద్ ప్రాంతాన్ని సైనిక చర్య ద్వారా యూనియన్‌లో కలిపి ఇక్కడి ప్రజలు మన్ననలు పొందారని అన్నారు. ఆయన పోరాటం తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి ఆయుధంగా పనిచేసిందని అన్నారు. ఆయన సేవలను గుర్తుచేసుకుని, స్మరించుకున్నారు. యా వత్ భారతావనిలో ప్రజలందరూ ఒకే కుటుంబంలో జీవిస్తూ జాతి సమైక్యతకు పునరంకి తమై మాతృదేశానికి మనవంతు సేవ చేయడమే స్వాతంత్ర్య సమర యోధులకు నిజమైన నివాళి అని అన్నారు. అనంతరం ఐక్యత భావం పెంపొం దించేలా పోలీస్ అధికారులు, సిబ్బంది అందరిచే ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ కె .సత్యనా రాయణ, కార్యాలయ ఏ.ఓ సతీష్ కుమార్ , ఎస్బీ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరెడ్డి , ఆర్.ఐలు వెంకటేష్ , హరీఫ్, పోలీస్ అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు



నవతెలంగాణ - ఇటిక్యాల

ఎర్రవల్లి మండలం వేముల స్టేజి నుంచి ఉదండాపురం , యాపదిన్నె మీదుగా వెంకటాపురం వరకు ఉన్న రహదారి గుండా మెయిన్ రోడ్డు పైన ఏర్పాడిన గుంతలు రాపోకలకు చాలా ఇబ్బందిగా మారింది. దీంతో ప్రజలు చాలా ఇబ్బంది పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు గోతులు పడి మరింత దారుణంగా తయారయ్యాయి. దీంతో వాహనదారులు పలు సందర్భాల్లో ప్రమాదవ శాత్తు కింద పడి గాయాలపాలైన సంఘటనలు లేకపోలేదు. శుక్రవారం జగదీష్ రెడ్డితో పాటు మరి కొంతమంది యూత్ సభ్యులు ప్రజలు సహకారంతో గ్రామస్తులు మోకాలు లోతు ఉన్న గుం తలను మట్టితో చదును చేశారు. గత కొన్ని రోజుల నుంచి గ్రామ పంచాయతీ లకు నిధులు లేకపోవడంతో గ్రామాలు అభివృద్ధికి నోచుకోవడంలేదని,రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేసి గ్రామాల రోడ్లకు మరమ్మతులు చేసి గ్రామాన్ని అభివృద్ధి చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

వెంటనే బండ్ల రాజశేఖర్‌రెడ్డిని అరెస్టు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకటస్వామి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

మైనర్ బాలిక మృతికి కారణమైన సీడ్ ఆర్గనైజర్ బండ్ల రాజశేఖర్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సీపీఐ (ఎం) జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మల్దకల్ మండలం బిజ్వరం గ్రామానికి చెందిన మైనర్ బాలిక వడ్డెర రాజేశ్వరి మృతికి కారణమైన సీడ్ ఆర్గనైజర్ బండ్ల రాజశేఖర్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మైనర్ బాలి కను పనిలో పెట్టుకోవడమే నేరమని, అటువంటిది బాలికపై అసత్య నిందారోపణలు మోపి వారి కుటుం బాన్ని వేధింపులకు గురి చేయడం సీడ్ ఆర్గనైజర్ భూస్వామ్య మనస్తత్వానికి నిదర్శనమని అన్నారు. డబ్బు, అంగ, ఆర్థిక, రాజకీయ బలాలతో కుటుంబ సభ్యులను ప్రలోభ పెట్టడమే కాకుండా కేసును కూ డా పూర్తిగా తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తు న్నారని విమర్శించారు. మైనర్ బాలిక కేసులో ప్రారంభం నుంచి దర్యాప్తు సరైన కోణంలో జరగటం లేదని.. సంఘటన జరిగింది ఒకచోట అయితే కేసు మరోకచోట నమోదు చేశారని అన్నారు. మైనర్ బాలిక మృతి చెంది రోజులు గడుస్తున్నప్పటికీ, ఒకపక్క రాజకీయ పార్టీలు మరొక పక్క సామాజిక ప్రజా సంఘాలు ఆందోళనలు చేస్తున్నప్పటికీ నిందితుడిని ఇంకా అరెస్టు చేయకపోవడం ముమ్మాటికీ నిర్లక్ష్యమేనని అన్నారు. పోలీసు వ్యవస్థకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్నా ఇంకా నిందితుడు పరారీలో ఉన్నారని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జిల్లాలో విద్యార్థినీలు, మహిళలపై తరచు అఘాయిత్యాలు జరుగుతున్నప్పటికీ అడ్డుకట్ట వేయడంలో దీర్ఘకాలీక ప్రణాళిక రూపొందించడంలో జిల్లా పోలీస్ యంత్రాంగం విఫలమైందని విమర్శించారు. నిందితుడిని పట్టుకోవడంలో ఆలస్యమయ్యే కొద్దీ పలు అనుమానాలు వస్తున్నాయని అన్నారు.జిల్లాలో మహిళలు విద్యార్థినీలకు పోలీస్ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం రావాలన్నా తక్షణమే మైనర్ బాలిక మృతికి కారణమైన బండ్ల రాజశేఖర్ రెడ్డిని అరెస్టు చేసి దర్యాప్తు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.

లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగాసీపీఐ(ఎం) ఆధ్వర్యంలో దశల వారీ గా ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని, ప్రజ లను సమీకరించి ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జీ.రాజు, పరం జ్యోతి, ఉప్పేర్ నంసింహ,నాయకులు ఆంజనేయులు, విజయ్ కుమార్, ఎల్కూరు సవారన్నలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన వాల్మీకి సంఘం నాయకులు

నవ తెలంగాణ -జోగులాంబ గద్వాల



గద్వాల గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం అల్లంపూర్ నియోజకవర్గ బోయ వాల్మీకి సంఘం నాయకులు ఎస్టీ జాబితాలో చేర్చాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని కలిసి కోరారు. ఈ సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే సాను కూలంగా స్పందిస్తూ గతంలో కూడా బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చా లని అసెంబ్లీలో తీర్మానం చేశామని తెలిపారు. మరొకసారి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మురళి, నాయకులు సుదర్శన్, సంగాల నర్సింహులు, రామాంజనేయులు వీరేష్, వాల్మీకి సంఘం నాయకులు పాల్గొన్నారు.